# ప్రజాజ్యోతి

ప్రతి అక్షర ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 03 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 82 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05: AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మోడీ వందరోజుల భవిష్యత్ ప్రణాళిక

**తక్షణ పనులపై అధికారులతో సమీక్ష**



న్యూఢిల్లీ,జూన2: కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కమలం పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ముందే చెప్పిన విధంగా వందరోజుల భవిష్యత్ ప్రణాళికపై ప్రధాని మోడీ మిగతా 2లో..

## తిహార్ జైలులో లొంగిపోయిన సీఎం కేజ్రీవాల్

**బెయిల్ జీవితాన్ని వృథా చేయలేదు**

**జైలుకు వెళ్లే ముందు కేజ్రీవాల్ ప్రకటన**



న్యూఢిల్లీ,జూన్ 2: ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆదివారం తిహార్ జైలులో లొంగిపోయారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో కోర్టు మిగతా 2లో..

## సిక్కింలో క్రాంతి మోర్చాకే అధికారం

**ఓటమి చెందిన మాజీ సిఎం పవన్ కుమార్ చామ్లింగ్**

**అరుణాచల్‌లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి**

న్యూఢిల్లీ,జూన2: సిక్కింలో అధికారంలో ఉన్న క్రాంతికారీ మోర్చా మరోమారు అధికారం నిలబెట్టుకునే దిశగా క్లీన్ స్వీప్ అంచన ఉండగా, అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంది. మధ్యాహ్నంవరకు ఉన్న సమాచారం ప్రకారం.. 60 స్థానాలున్న అరుణాచల్‌లో మెజారిటీ 31 స్థానాలుకాగా మిగతా 12లో..





## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**రాజ్‌భవన్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్**

**సచివాలయంలో సిఎస్, అసెంబ్లీలో స్పీకర్ జెండా ఆవిష్కరణ**

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని**

**తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ**

అమరవీరుల కలలను నెరవేర్చాలి

ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ



న్యూఢిల్లీ,జూన2: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్ వద్ద జాతీయ పతాకాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అవినీతి నిర్మూలనే మనందరి లక్ష్యమని గవర్నర్ చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సీఎస్ శాంతికుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జెండా ఆవిష్కరించారు. గాంధీ విగ్రహం, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. గాంధీభవన్‌లోనూ ఘనంగా వేడుకలు మిగతా 2లో..

## విద్యార్థుల బలిదానాలతోనే తెలంగాణ

**తెలంగాణ ఉద్యమానికి ఏబీవీపీ నాంది పలికింది**

ప్రత్యేక తెలంగాణ కోసం బీజేపీ తీర్మానం

తెలంగాణ కోసం బీజేపీ ఉద్యమం చేసింది

పార్లమెంట్‌లో బీజేపీ గళం విప్పింది

కాంగ్రెస్ పార్టీ ద్వంద్వనీతి అవలంభించింది

తెలంగాణను ఇచ్చింది సోనియా గాంధీ కాదు

రాష్ట్రాన్ని తెచ్చుకున్నది తెలంగాణ సమాజం

ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదు

అన్ని పార్టీలు, ప్రజల పోరాటంతో సాకారం

బిజెపి కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది

ఆవిర్భావ దినోత్సవంలో ఎంపి లక్ష్మణ్



హైదరాబాద్,జూన2: తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు (ఏబీవీపీ) అని, విద్యార్థుల బలిదానాలతోనే తెలంగాణ వచ్చిందని బీజేపీ ఎంపీ లక్షణ్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం తీర్మానం చేసిన పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ కోసం ఉద్యమం చేసిందని, పార్లమెంట్‌లో గళం విప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దిక్కుతోచని మిగతా 12లో..

## తెలంగాణను ప్రపంచ పటంలో నిలుపుతాం

బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు

ప్రేమను పంచడమే తప్పు.. పెత్తనాన్ని సహించదు

**తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం**

**పాలకులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలను బద్దలుకొట్టాం**

- యువత ఆకాంక్షల మేరకు టిఎస్ స్థానంలో టిజిని తీసుకుని వచ్చాం
- మెగా డిఎస్సీ, ఉద్యోగా కల్పన సాకారం చేస్తున్నాం
- మద్దతు ధరలకు సకలంలో ధాన్యం కొంటున్నాం
- మూడు జోన్లుగా తెలంగాణ అభివృద్ధికి కృషి
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్, సోనియాలకు కృతజ్ఞతలు
- అందెశ్రీ జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరణ
- అందెశ్రీ గీతం రాష్ట్ర గీతంగా ఉండాలనుకున్నాం
- పరేడ్ మైదానంలో జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం రేవంత్
- అమరులకు సిఎం రేవంత్, మంత్రుల నివాళి
- గన్‌పార్క్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

హైదరాబాద్,జూన2: తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన మిగతా 2లో..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్రీయ గీతం జయజయహే తెలంగాణ గేయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. జూన్ 2 ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ప్రజల ముందుకు వచ్చింది. పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన దశాబ్ది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ఈ గీతాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' పాటను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయన పాటను విడుదల చేశారు. ఈ పాటను అందెశ్రీ రచించగా.. కీరవాణి సంగీతం అందించారు. పాట విడుదల సందర్భంగా రచయిత అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు.

## ఫలితాల తరవాత బిఆర్ఎస్ ఖాళీ



ఆ పార్టీలో ఒక్కరుకూడా మిగలరు

మంత్రిపదవి రాకనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమం

సోనియాను పొగిడిన నోటితోనే తిడుతున్నారు

ఫోన్‌ట్యాపింగ్‌లో ప్రభాకర్‌రావు కీలకం

ఆయన రాకుండా అడ్డుకుంటున్న కేసీఆర్

హరీష్‌రావును అమెరికా పంపి ఆపించిన కేసీఆర్

మంత్రి కోమటిరెడ్డి సంచనల విషయాలు వెల్లడి

ప్రభాకర్ రావును కలిసినట్లు రుజువు చేస్తావా?

లేకుంటే మంత్రి ముక్కునేలకు రాయాలి

కోమటిరెడ్డికి హరీష్‌రావు సవాల్

హైదరాబాద్,జూన2: లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే మిగతా 12లో..

## అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం

ఎన్నికల్లో గెలుపోటములు సహజం

**అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానిక అండ**

కుమార్తె ఫీజుకు కెసిఆర్ 24 లక్షలు సాయం

హైదరాబాద్,జూన్2: తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కిష్టయ్య కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను మిగతా స్టేట్ రౌండప్ లో



- బస్సుయాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు వస్తాయి
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటివారి వల్లనే తెలంగాణ ఉద్యమం
- ఎదరో పోరాటంలో ముందుకు దూకారు.. నాటి పరిస్థితులే పురిగొల్పాయి
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్,జూన2: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు మిగతా స్టేట్ రౌండప్ లో

## స్థానిక ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ విజయం

**కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డినూ నవీన్ కుమార్ గెలుపు**

**సీఎం సొంత జిల్లాలో కూడా ఎమ్మెల్సీ మనమే గెలిచాం**

**ఇంకో ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డి కూడా గెలుస్తున్నామని కేసీఆర్ ధీమా**



మహబూబ్‌నగర్,జూన2: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై భారాస అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి 109 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు సమాచారం. మార్చి 28న పోలింగ్ నిర్వహించగా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మిగతా 2లో..

# విద్యార్థి యువకుల బలిదానాలతో తెలంగాణ సాధ్యం: కలవెన శంకర్

**బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు**
**విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు**
**జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి**

మంచిర్యాల (జిల్లా ప్రతినిధి) జూన్ 2

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రామడుగు లక్ష్మణ్ సిపిఐ



జిల్లా కార్యదర్శి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం సుమారు 1200 మంది విద్యార్థి యువకుల బలిదానాలతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడం జరిగింది . నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవడం జరిగింది రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కొరకు ఎస్సీ ఎస్టీ మైనార్టీల కొరకు పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అందరికీ చేరువయే విధంగా ప్రజాపాలన కొనసాగాలని విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అప్పులు లేని రాష్ట్రముగా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్ భీమనాథుని సుదర్శన్ కలందర్ అలీ ఖాన్ మిరియాల రాజేశ్వరరావు ఆర్టిసి ఎంప్లాయ్ యూనియన్ నాయకులు బీబీ రావు మామిడిపల్లి శ్రీనివాస్ ఏఐ డి ఎఫ్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్, జూన్ 02, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని తెలంగాణ



రాష్ట్ర ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన ఆదేశముల ప్రకారముగా క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ జంగం కళ చేతుల మీదుగా పతకావిష్కరణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళి క్రిష్ణ, వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, రెవెన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్, జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణీ

రామకృష్ణాపూర్, జూన్ 02, ప్రజా జ్యోతి:

జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ ఆదేశానుసారం రామకృష్ణాపూర్ పట్టణంలోని అల్ఫోన్సా హైస్కూల్లో గత నెల రోజులుగా సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సమ్మర్ క్యాంప్ లో వివిధ కళలలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులకు బాల్క



ఫౌండేషన్, జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రాన్నున్న రోజుల్లో బాల్క ఫౌండేషన్, జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్, కంప్యూటర్, టీవీలకు కేటాయించే సమయం కంటే ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో పాల్గొని శరీరానికి మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. అన్నివేళలా పిల్లలు ఆహార అలవాట్లను సమయాన్ని బట్టి అలవర్చుకుంటే చాలా మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్, ఆర్నె సతీష్ , సురేందర్, చంద్రమౌళి, జి ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు హరీష్, పొన్నం, సరిగమల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్, జూన్ 02, ప్రజా జ్యోతి:

పదవ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటనికి పాలాభిషేకం చేయటం జరిగింది. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి దశబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మధుర స్మృతులను గుర్తుకు తెచుకుంటూ, అమరులైన వీరుల ప్రాణ త్యాగలను ఘనంగా స్మరించుకుంటూ రామకృష్ణాపూర్ అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్, జూన్ 02, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ హాజరై ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, సూపర్ బజార్ సెంటర్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం రామాలయం సెంటర్లో తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ అక్బర్ అలీ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, జిఎం సేఫ్టీ బిపిఎల్ రీజియన్ రఘుకుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, రెస్క్యూ ఇంచార్జ్ రామ్మోహన్ పాల్గొన్నారు.



**ఆర్కేపి ఓసిలో..**

ఆర్కేపి ఓసిలో 10వ తెలంగాణ అవర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలలో ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎం.గోవిందరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అన్ని వర్గాల ప్రజలు కృషి ఫలితమే సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ సుధీర్ జక్కులవార్, ప్రాజెక్టు ఇంజనీరు బాలాజీ భగవతి జ్యా, ఏఐటీయూసీ యూనియన్ ఆర్కెపి బ్రాంచ్ సెక్రెటరీ అరకొండ ఆంజనేయులు, అధికారుల సంఘం ప్రతినిధి వినోద్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# యూరియా కలిసిన నీళ్లు తాగి 18 గొర్రెలు మృతి.. 2 లక్షల నష్టం

### తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత పాడి రైతు వినతి

బెల్లంపల్లి జూన్ 02 ప్రజా జ్యోతి

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామ సమీపంలో ఓ రైతు పొలం లో ఈ సంఘటన ఆదివారం ఉదయంచోటుచేసుకుంది. ఉదయం 8 గంటల ప్రాంతం లో పాడి రైతు తమ గొర్రెల మంద ను మేపేందుకు చంద్రవెల్లి గ్రామ శివారు లోకి తీసుకు వెళ్ళాడు. గొర్రెల కు నీళ్లు పెట్టేందుకు సమీపం లో ఉన్న చాకెపల్లి గ్రామానికి చెందిన రైతు కందుల సత్తయ్య పొలం వద్దకు వెళ్లి గొర్రెల కు నీళ్లు పట్టేందుకు మోటార్ వేశాడు దీంతో వచ్చిన నీళ్ల ను గొర్రెలు త్రాగడం తో వాటిలో 18 గొర్రెలు అక్కడి అక్కడి కక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వస్తారని సంఘటన స్థలాన్ని తార్ల గురజాల ఎస్సై జి నరేష్,మండలపశువైద్యాధికారి పావని లు పరిశీలించారు. పొలం వద్ద పంపు మోటారు వద్ద మూడు పాత యూరియా బస్తాలు ఉన్నాయి. మోటారు వేయడం తో వచ్చినవన్నీళ్ల కు బస్థాలుతడిసిన నీళ్లను త్రాగడం తోనే గొర్రెలు మృతి చెందాయని పశు వైద్యాధికారి వివరించారు. ఈ సంఘటన తో పాడి రైతు కు దాదాపు రూ" 2 లక్షలు



ఆస్తి నష్టం జరిగినట్లు అశు వైద్యాధికారి పేర్కొన్నారు.

# ఇచ్చోడ లో ఘనంగా తెలంగా ణ పదేండ్ల జెండా పండుగ

ఇచ్చోడ రూరల్ జూన్ 2, (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఇచ్చోడ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్, బిజె పి, బిఆర్ఎస్ పార్టీ ల నాయకు లు వారి పార్టీ కార్యాలయం ఎదుట త్రివర్ణ పథకాన్ని ఎగుర వేశారు.




దీంతో పాటుగా ప్రభు త్వ కార్యాలయాలు తహసిల్దా ర్, ఎంపీడీవో, గ్రంథాలయం, గ్రామపంచాయతీ, వ్యవసాయ, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా తె లంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపు కు న్నారు. ఇచ్చోడ మండల కేంద్ర ములో కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు మహమూద్ ఖాన్ ఆధ్వ ర్యంలో తెలంగాణ పదేళ్ల పం డుగ నవశకానికి నాంది పలుకు తూ 11వ సంవత్సరాంలోకి అ డుగు పెడుతున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఆత్రం భాస్కర్,తెలంగాణ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ కోమురం కోటే శ్వర్,మండల వైస్ ఎంపిపి జలై జాకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుమ్మడి భీం రెడ్డి, ఎస్సీ, మైనారిటీ, ఎస్టీ సెల్ ని యెజకవర్గం చైర్మన్ లు షేక్ ముస్తాఫ, కోత్తురి లక్ష్మణ్,ఆత్రం గంగారాం, మాదాపూర్, మల్యా ల సర్పంచ్ లు మెహరాజ్ అహ్మద్, బుతి రాజు,సిరిచేల్మ ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్ సుల్తాన్, ప్రదాన కార్యదర్శిచోలే ప్రభాకర్ పటేల్, నైతం నాగరా జు, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ చైర్మెన్ లు పట్ల గోవర్ధన్,అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ యువ నాయకు డు ప్రవీణ్ పటేల్, బత్తుల అశో క్, చౌహాన్ శేషారావు, షేక్ మ హబుబ్, షేక్ వహిద్, కోటేష్, ల స్మన్న, మహెందర్ ఆత్రం, క్రాంతి కిరణ్, ముస్తాఖ్, నందు, వేంక టరమణ, వినాయక్, రమణ రేడ్డీ, బాబరావు, బుతిలక్ష్మణ్, బాబా, షేక్ మహబుబ్, అబ్దుల్ ఖుద్దుస్, ముస్తఫా, షేక్ సాది క్ ,అఖిల్,,శంకర్ పటేల్, నర్స య్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప పట్టివేత.. ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 2 (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లాలో మారు మూలాలు ప్రాంతమైన సిరికొం డ మండలం నుంచి కొందరు స్మగ్లర్లు అక్రమంగా కలపను రవాణా చేస్తుండగా పట్టుకుని ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసిన ట్లు జిల్లా అటవిశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మం డల కేంద్రంలోని స్థానిక అటవీ కలప డిపో కార్యాలయ ఆవర ణ లో ఆదివారం జిల్లా అటవీ అధికారి( డి.ఎఫ్. ఓ.)ప్రశాంత్ భాజీ రావ్ పాటిల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. గత 20 సంవత్సరాల నుండి అటవీ శాఖకు నమ్మకస్తుడైన ఇన్ ఫా ర్మర్ ఒకరు సిరికొండ మండలం లోని అటవీ ప్రాంతంలో కలప నరికివేత కొనసాగుతుందని పక్కా సమాచారం ఇవ్వడంతో సిరిచెల్మ టైగర్ జోన్ ఎఫ్ఆర్ఓ గణేష్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ అమర్ సింగ్, ఎఫ్ బి ఓ బాగు బాయి, బృందంతో అటవీలో సోదాలు నిర్వహించగా సిరి కొండ సెక్టర్ కంపార్ట్ నెంబర్ 189, సాత్ మోరి బీట్ లో అట వీ అధికారులకు, సిబ్బందికి నలుగురు స్మగ్లర్లు తారసపడ్డా రని వారిని పట్టుకో బోయే సమయం లో ఇద్దరు స్మగర్లు పారిపోగా, మరో ఇద్దరు స్మగ్లర్ల ను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుకున్న వారిని ఇచ్చోడకు తీసుకురావడం జరి గిందని, వారి నుండి 1 బైక్, ఒక ఎడ్ల బండి, సుమారు 39,700 విలువైన కలప దుంగలు స్వాధీ నం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అక్రమంగా కలప ర వాణా చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని, 7



సంవత్సరాల కఠిన కారగార శిక్ష కూడా పడే ఆస్కారం ఉందని కాబట్టి ఎవ రు కూడా కలప అక్రమ రవాణా చేయవద్దని డీఎఫ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిచెల్మ ఫారె స్ట్ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది పా ల్గొన్నారు.

# మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం

### అదిలాబాదులో సంబరాలు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 2, (ప్రజా జ్యోతి)

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజ యం సాధించడంతో గులాబి శ్రే ణులు పెద్ద ఎత్తున




సంబరాలు జరుపుకున్నాయి. స్వరాష్ట్ర స్వ ప్నం సాకారమైన రోజున ఉద్య మ పార్టీ బీఆర్ఎస్ ఘన విజ యం సాధించడంతో శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. పట్టణంలోని పార్టీ కార్యాల యం వద్ద నేతలు టపాసులు పేలుస్తూ సంబరాలు జరిపారు. ఈ సంబరాల్లో మున్సిపల్ చైర్మ న్ జోగు ప్రేమేందర్ పాల్గొన్నా రు. జై తెలంగాణ, జై కెసిఆర్ నినాదాలతో హోరెత్తించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల స్వీట్లు పంచు కుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేత విజ్జ గిరి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలల కాలం లోనే ప్రజల్లో వ్యతిరేకతను మూట కట్టుకుందని, అందుకు తాజాగా వచ్చిన ఎమ్మెల్సీ ఎ న్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. తెలంగాణ తొలి, మ లి దశ ఉద్యమ సమయంలో వందలాది మంది విద్యార్థుల బలిదానానికి కారణం కాంగ్రెస్ పార్టీ నేనని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న



తెలం గాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభ్యున్నతి పథంలో నడిపిన ఘనత కెసిఆర్ దేనని స్పష్టం చేసిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి జాడ కని పించడం లేదని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల ఫలితాలతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో నూ గులాబి జెండా రెప రెపలా డనుందని దీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తో పాటు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారా యణ, జడ్పీ టీసీ సభ్యులు సుధాకర్, కౌన్సిలర్లు భూమన్న, పండ్ల శ్రీనివాస్, అశోక్ స్వామి, లస్మన్న, దాసరి రమేష్, ఆశన్న, రాము,నీరటి ఉదయ్, తులసి, కరుణ తదితరులు పాల్గొన్నా రు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)

నిర్మల్ జూన్ 2 ( ప్రజా జ్యోతి )

దశాబ్దాల పోరాటంలో వందలాదిమంది అమర వీరుల త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్తుపానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్ సింగ్ మాట్లాడుతూ, ప్రజల దైనందిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు తమ వంతు కృషి చేయాలని దశాబ్దం కాలం పాటు తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల మౌలిక సమస్యల



పరిష్కారం చూపటంలో విఫలం చెందారని అన్నారు. అలాగే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం గడపకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు .అలాగే ఇచ్చిన ఆరు హామీలను అమలకు పూనుకోవాలని ఆయన అన్నారు. యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని. అలాగే వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతన్న కు కావలసిన అన్ని రకాల సౌకర్యాలని అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అప్పుడే మనము తెలంగాణ అమరవీరుల ఆశయలను ముందుకు తీసుకో వెళ్తామని అన్నాను. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ ప్రజా పంథా మాస్ లైన్ నాయకులు కోడుప సురేష్, దుర్గే బుచ్చిరా, మడవి రేణుక, ఉమ్రే నితిన్ , కొమురే వనిత, ఆకాష్, నారాయణ, కృష్ణ, పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు - బజార్హత్నూర్ మండల్ ఎస్సై నరేష్

**పోలీస్ స్టేషన్ నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్సై నరేష్**
**సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సై నరేష్**

బజార్హత్నూర్,( ప్రజా జ్యోతి) జూన్,2/2024

ఆదిలాబాద్ జిల్లా,బజార్హత్నూర్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ




దినోత్సవం సందర్భంగా, బజార్హత్నూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నందు, ఎస్సై నరేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. మొదటగా సాయుధ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, ప్రముఖుల చిత్రపటాలకు నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా, జిల్లా ప్రజలకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం సిబ్బందికి మిఠాయి లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా, అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర సాధించబడిందని గుర్తు చేశారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సభ్య సమాజ అభివృద్ధి జరుగుతుందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో పోలీసు యంత్రాంగం 24 గంటలు విధులను నిర్వర్తిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హొంగార్డులు కానిస్టేబుల్ ఏఎస్ఐ రైటర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహిత్యం శాశ్వతమైనది

నిర్మల్ జూన్ 2 ( ప్రజా జ్యోతి )

తెలంగాణ పునర్నిర్మాణంలో కవుల సాహిత్య పాత్ర కీలకమైనదని పలువురు కవులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమము ఉవ్వెత్తున ఉరుకలు వేయడములో



కవులు గొప్ప సాహిత్యముతో చైతన్యవంతం జేశారని అన్నారు. తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా, డా. అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యములో -నిర్మల్లోని ప్రియదర్శిని నగర్ లోగల లయన్స్ భవన్ లో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ సంబురాల కార్యక్రమమును నిర్వహించారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. డా అప్పాల కావేరి ఫౌండేషన్ చైర్మన్ డా అప్పాల చక్రధారిలి,తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు,ప్రధానకార్యదర్శి బి. వెంకట్ కవి, ఉపాధ్యక్షులు అంబటి నారాయణ లు మాట్లాడారు. తెలంగాణ చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు పరిఢవిల్లేలా గొప్ప సాహిత్యమును రచించారని అన్నారు. తర్వాత జరిగిన కవిసమ్మేళనములో-ప్రముఖకవులు డా అప్పాల చక్రధారి, నేరెళ్ళ హన్మంతు, అంబటి నారాయణ,పత్తి శివప్రసాద్, పోలీస్ భీమేశ్, మునిమడుగుల రాజారావు, కామారపు జగదీశ్వర్, చట్ల గజ్జారాం,బి. శశికుమార్ ,భిక్షపతి నాయక్, వేణు గోపాల్, నాగరాం , నవీద్ నురాని లు వారి వారి కవితలను వినిపించారు. తెలంగాణ వైభవం పై చర్చా గోష్టిని నిర్వహించారు.

## అడ్డాకులలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

దేవరకద్ర, జూన్ 2 (ప్రజా జ్యోతి)
మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ విజయం సాధించడంతో అడ్డాకుల మండల



కేంద్రంలో ఆదివారం బాణాసంచా కాల్చి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, సింగిల్ విండో అధ్యక్షులు మద్దూరి జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజా గోరి, ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నాయకులు బొడ్డు రమేష్, జహంగీర్ గోరి, కృష్ణయ్య యాదవ్, దానియేలు, వెంకటేష్, హుస్సేన్, వెంకట్ రెడ్డి, బెంజమిన్, గట్టు భీమన్న, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అడ్డాకుల లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

దేవరకద్ర, జూన్ 2 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అడ్డాకుల



మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యాలయాలపై జాతీయ పతాకాల ఆవిష్కరణ

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 02:
తెలంగాణ రాష్ట్ర పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలపై



అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించారు. తాహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రభుత్వ వైద్యశాల, జూనియర్ కళాశాల, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, మహిళా సమాఖ్య కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల, జడ్జి కమలాపురం కవిత, ఎంపీపీ పి.బేగం, జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్,మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి,ఎస్ఐ నాగరాజు, కమిషనర్ సరస్వతి, డాక్టర్ సయ్యద్ బాషా, ఎంఈఓ అశోక్ కుమార్, లైబ్రేరియన్ మాణిక్యమ్మ, ఏపీఎం ప్రమీల, ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 0 2:
జోగులంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో పి ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతం పడిన్న





అనంతరం. ఉపాధ్యాయులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం కోసం 12,000 వేల మంది బలిదానం కావడంతో తెలంగాణ రావడం జరిగింది ఇప్పటికీ 10 సంవత్సరాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర అంతట అమరవీరులను గుర్తు చేసుకుని నివాళులర్పిస్తున్నటువంటి నేటి దినము ఎంతో సంతోషకరమైనది,మరియు బాధాకరమైనటువంటి దినము కూడా భావించాలి ఎందుకంటే తెలంగాణ కోసం ఎందరో బలిదానమైనారు మేము బలిదానం అయితేనే మా పిల్లలైనా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేస్తారని ఉద్దేశంతో అమరులైనటువంటి విద్యార్థులు,ఉద్యోగులు,కూడా ఉన్నారు కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని తెలంగాణ కోసం అమరులైనటువంటి వారి యొక్క ఆశయములను తీర్చుకునే విధంగా ముందుకు సాగాలని వారు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్కూల్ హెడ్ మాస్టర్. రాఘవేందర్ రెడ్డి. టీచర్ బిసన్న. గ్రామ సెక్రెటరీ రాజశేఖర్.స్కూల్ చైర్మన్ లలిత. అంగన్వాడి టీచర్ మార్తమ్మ.గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ విరుపయ్య శెట్టి.మహేశ్వర్ రెడ్డి.విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంబరాలు

- గౌరవ వందనం స్వీకరించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి
- అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి
- దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ దీపక్' జిల్లా ఎస్పీ గైకొట్ రఘునాథ్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 2
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అంబరాన్ని తాకే విధంగా తెలంగాణ







ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ముందుగా పరేడ్ గ్రౌండ్లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పోలీస్ గ్రౌండ్ లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి అమరవీరుల త్యాగాలను సంస్మరించుకుంటూ అమరు వీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ సమక్షంలో జాతీయ జెండాను పరేడ్స్ గ్రౌండ్ లో కలెక్టర్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది బలిదానాల త్యాగాల పునాదులపై ఏర్పడ్డాదని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే గొప్ప చరిత్ర ఉందని తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతిక వారసత్వ పాటు సాంప్రదాయ విలువలు అధినాయకత మేలవించిన రాష్ట్రం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంపన్నమైన సహజ వనరులు మానవ వనరులతో విభిన్న రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, సుస్థిర అభివృద్ధికి చిరునామా తెలంగాణ రాష్ట్రం భిన్న ప్రాంతాల ప్రజలు భిన్న సంస్కృతులను అక్కున చేర్చుకుంటున్న తెలంగాణ రాష్ట్రమన్నారు. తెలంగాణ రాష్ట్రం గంగా జమున తెహజీబికి నిదర్శనమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలపై ఏర్పడ్డదని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ కళాకారులకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సన్మానించారు. ఈ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో జడ్పిటిసిలు సర్పంచులు వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

◆ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 02: జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పోలీసులు గౌరవ వందనంతో జిల్లా



యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ తన ప్రసంగంలో వివరిస్తూ,తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని,ఈ రోజు జిల్లాలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు.డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించి 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు.ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని,ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని అన్నారు.ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని, మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకం మరియు 29,384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు.నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1,2,3,4 నియామకాలపై దృష్టి సాధించిందన్నారు. త్వరలోనే గ్రూప్ 1పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని



తెలియజేశారు.యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు ఒక కోటి 57 లక్షల 51వేల ఎకరాలకు రూ.7,625 కోట్ల నిధులను విడుదల చేసిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్రమంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తుల పనులన్నీ గ్రామాల్లో గల స్వయం సహాయక సంఘాలతో చేయించి పాఠశాలలో పున:ప్రారంభం అయ్యే లోపు అందించడం జరుగుతుందన్నారు. దీనితో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయుతను అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి,జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం సర్వ రెడ్డి,కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత,జిల్లా ఎస్పి రితిరాజ్,అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్,ఆర్ డి ఓ రామ్ చందర్, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి వీర బద్రప్ప,వివిధ శాఖల అధికారులు,పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అలంకరణకు నోచుకోని - అమరవీరుల స్థూపం

దశాబ్ది ఉత్సవాలలో అమరవీరులకు ఇచ్చే విలువ ఇదేనా ?
సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో - అమరవీరుల త్యాగాలు గుర్తుకు రాలేదా ?

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) జూన్ 02:
నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమీషనర్,తహసీల్దార్ ను వెంటనే కలెక్టర్ సస్పెండ్ చేయాలి.కొంకల భీమన్న ఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యుడు మాట్లాడుతూ..జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా వడ్డేపల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో చిన్నబోయిన అమరవీరుల స్థూపం. తెలంగాణ కోసం విద్యార్థి దశలో ఉన్నటువంటి విద్యార్థులు 12 వేల మంది విద్యార్థులు ప్రాణబలి త్యాగం అయితే వచ్చినటువంటి తెలంగాణను జూన్ 2 నా తెలంగాణ యావత్ అంత అమరవీరుల స్థూపానికి అలంకరణ చేసి చేసి అమరులైనటువంటి వారిని గుర్తు చేసుకుంటుంటే శాంతినగర్ పట్టణంలో అమరవీరుల స్థూపానికి అలంకరణ చేయకుండా నిర్లక్ష్యం చేసినటువంటి నాయకులకు అమరుల త్యాగాలను గుర్తిస్తూ,వడ్డేపల్లి మున్సిపల్ లోని శాంతినగర్ లో నిర్మాణం అయిన అమరవీరుల స్థూపం సాక్షాత్తూ నిండు దశాబ్ది ఉత్సవాలలో అలంకరణకు నోచుకోలేదంటే అధికారులకు అమరవీరుల



పట్ల ఏపాటి గౌరవం వుందో స్థూపాన్ని చూస్తుంటే తెలుసుకోవచ్చని ఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యుడు కొంకల భీమన్న మండిపడ్డారు.ఈ విషయం గురించి స్థానిక మున్సిపల్ కమీషనర్ ను కానీ,మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళితే ఒకరిపై ఒకరు సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా మండిపడ్డారు.కొంగు తిన్న సామాన్య ప్రజలు,ఇంతకీ వీళ్ళు ఆంధ్ర అధికారులా? తెలంగాణ అధికారులా, అంటూ రోడ్డున పోయే పాదచారుల సైతం విస్మయానికి గురి అవుతున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే అమరవీరుల స్థూపం పట్ల అలంకరణ దృష్టిపెట్టని స్థానిక మున్సిపల్ కమీషనర్ ను,తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అధికారుల పైన కలెక్టర్ చర్యలు తీసుకోకపోతే మేమంతా భారీ నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మార్పీఎస్ ఉద్యమ జాతీయ సభ్యుడు కొంకల భీమన్న అన్నాడు.

## దోనూరు అనన్య రెడ్డిని సన్మానించిన నాయకులు

దేవరకద్ర, జూన్ 2 (ప్రజాజ్యోతి)
ఆల్ ఇండియా సివిల్స్ టాపర్ గా జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూరు



అనన్య రెడ్డిని ఆదివారం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. దేవాలయంలో పూజలు చేసిన అనంతరం గ్రామంలో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొన్న కల్ గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన అనన్య రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్, ఎంపీపీ నాగార్జున రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు హేమవర్ధన్ రెడ్డి, కృష్ణయ్య, వేగనాథ్, సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు జాజాల రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయకుమార్, కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన తెలంగాణ ఉద్యమకారుడు జి.నీలప్ప ముదిరాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని నారాయణపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో భాగస్వామ్యుడైన ఉద్యమకారుడు జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఇట్టి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు



ముఖ్య అతిథులుగా మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఉద్యమకారుడు జి.నీలప్ప ముదిరాజ్ మహాత్మా గాంధీ,తెలంగాణ తల్లికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల వేసి పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జి నీలప్ప ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ జి.నీలప్ప ముదిరాజును శాలువాతో సన్మానించి తెలంగాణ ఉద్యమంలో నీలప్ప చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. ఇలానే మన ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఉద్యమకారులు ఉన్నారని వారందరినీ కూడా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన అన్నారు. అనంతరం నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ కోసం వీర మరణం పొందారని అలాంటి వారిని ఈ ఒక్కరోజైనా గుర్తించుకొని ప్రతి ఒక్కరూ వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను గుర్తించి అట్టి కుటుంబాలకు అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, గణేష్, వల్లంపల్లి లక్ష్మణ్, మామిళ్ల ఆంజనేయులు, ఆడేం శ్రీనివాసులు, కర్రెం కృష్ణ, అవినాష్, కర్రెమ్ మహేష్, నరేష్, మైను తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాల గ్రామంలో బిఆర్ఎస్ నేతలు సంబరాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్




పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పై 111 ఓట్ల తేడాతో విజయం సాధించడంతో నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం చిట్యాల గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ నాయకుడు మారుతి గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వడ్ల నరసింహులు, మేదరి హనుమంతు, చిన్న అంజప్ప, ఉమా శంకర్ గౌడ్ తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మఖ్తల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,
జూన్ 02 (ప్రజా జ్యోతి)
: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్,మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించడం జరిగింది.

అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎందరో అమరుల ప్రాణ త్యాగాల వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని వారి ఆశయా సాధన కోసం తెలంగాణ బిడ్డలమైన మనం వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నిరంకుశ పాలనతో తెలంగాణ విద్యార్థులకు,ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం నీళ్ళ,నిధులు,





నియామకాలు ప్రధాన అజెండాగా సాగిందని తెలంగాణ వచ్చాక పరిపాలనకు వచ్చిన పాలకులు అది మరిచి అమరుల కుటుంబాల పట్ల తెలంగాణ ప్రజల పట్ల చూపిన చిన్న చూపు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజలు కనీసం సచివాలయానికి కూడా వెళ్లకుండా చేసి దొరల పాలనను తెలంగాణ ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగింది. పదేళ్లుగా బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వీరమరణం పొందిన అమరవీరుల పట్ల, ప్రజల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తూ పాలన చేపడితే అట్టి వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. సోనియాగాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల పట్ల, తెలంగాణ ప్రజల పట్ల నిబద్ధతతో పాలన కొనసాగించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ అధ్యక్షుడు రవికుమార్,కోళ్ల వెంకటేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కావాలి బిల్డర్ తాయప్ప,గొల్లపల్లి శంకరమ్మ నారాయణ, ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ చిన్న నరసింహులు,కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్,ఆడెం శ్రీనివాసులు, కట్ట సురేష్,మందుల నరేందర్, గోవర్ధన్, ఒసాముద్దీన్ లాలా,శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని
- అమరవీరులకు ఘనంగా నివాళి
- సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం
- నేడు ఉద్యమకారులకు ఘనంగా సన్మానం



**హనుమకొండ, జూన్ 2(ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఇచ్చినా సోనియాగాంధీ చిత్రపటానికి మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడి తెలంగాణ సాధనలో తమ పాత్ర పోషించిన హన్మకొండ జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రము ప్రకటించడం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారా సాధ్యమైందని అన్నారు.తెలంగాణ రాష్టాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు,యువత పోరాట పటిమను గమనించి, తెలంగాణా మెజారిటీ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణా రాష్టాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. నీళ్లు, నిధులు, నియమకాల నినాదంతో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణాలో ఉద్యమకారుడని రెండు సార్లు కేసిఆర్ ను ముఖ్యమంత్రి చేస్తే తెలంగాణా ప్రజల బతుకులు ఏ మాత్రం మారలేదు.తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఈ తెలంగాణను కుటుంబం చేతిలో పెట్టిన ఈ రాష్ట్ర ఆనాటి ముఖ్య మంత్రి తెలంగాణ ప్రజలను మోసం చేసాడని అన్నారు. పేద, నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన ఆరోగ్యశ్రీ పథకం కానీ పేద విద్యార్థులకు ఫీజు రి ఎంబర్స్ మెంట్ బిఆరెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. నేడు హనుమకొండ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని ఉద్యమకారులను ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, మొహమ్మద్ అంకుష్. కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, ఎలా కంటి రాములు, తోట వెంకటేశ్వర్లు, నెక్కొండ కల్పనా కిషన్, పోశాల పద్మ, గుంటి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బంక సరళ, డాక్టర్ రామకృష్ణ ,నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిన్నీ లక్ష్మణ్, మిర్జా అజీజ్ ఉల్లా బేగ్, తోట వెంకట రాజ్ కుమార్, నాయిని లక్ష్మి రెడ్డి, తౌటం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

* మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అందరివాడు
* భూక్యా బాలు నాయక్



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 02(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ లోని స్థానిక జిల్లా కోర్టు సమీపంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులను స్మరించుకోని వారికి జోహార్లు తెలిపి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అందరివాడు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు భూక్యా బాలు నాయక్ మట్లాడుతూ తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుపుకోవడం ఆనందంగా ఉందంటూ 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం శంకర్ తొలి అమరుడైనాడు, దీనికి వెంటనే స్పందించి మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి కాంగ్రెస్ వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితి ఏర్పాటు చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ గారు, తెలంగాణ కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కోసం పార్లమెంటులో బిల్లు పెట్టేటప్పుడు పెప్పర్ స్ప్రేకు గురైన వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఇచ్చింది, తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ .ఏ ఒక్కరి పోరాటం ఫలితంగా తెలంగాణ రాలేదు, తెలంగాణ కోసం పార్టీలకతీతంగా అందరం ఐక్యమత్యంతో కొట్లాడి తెచ్చుకున్నాం తెలంగాణ రాష్టాన్ని.తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ నష్ట పోయిన కూడా వెనుకడుగు వేయకుండా ఆనాటి నుండి నేటి వరకు తెలంగాణ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న తల్లి మహనియురాలు సోనియా గాంధీ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ పదేండ్ల పండుగ నవ శకానికి నాంది పలుకుతూ 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంచి ప్రజా పాలనకు పునాది వేశారన్నారు కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఆరు నెలల్లోనే సుపరిపాలన అందిస్తున్నారని సంటిదవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు భూక్యా శ్రీను నాయక్, బానోతు హరి నాయక్ , భూక్యా రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేందర్ నాయక్, రేషన్ డీలర్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రుపురెడ్డి నవీన్ రెడ్డి, యక్.కె.. భషీరుద్దీన్, వల్లభనేని యాదగిరి రావు తదితరులు మరియు తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు సాకారం కావాలి



•సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్

**కేసముద్రం, జూన్ 02(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు సాకారం కావాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం దర్మన్న భవన్ లో సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మరియు పార్టీ జెండాను సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ ఎగురవేసి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఎవరి దయాదాక్షిన్యాలతోనూ ఏ ఒక్కరో ఇద్దరో నాయకత్వం వహించినంత మాత్రాన రాష్ట్రం రాలేదని, సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమముతో మమేకం కావడం అనేక మంది విద్యార్థి అమరవీరుల బలిదానాలతో రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఆనాటి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల నాయకులు కాసు సాయి చరణ్, దాసరి లింగాస్వామి, ఎస్కే ఇమామ్, నరాల యాకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**తొర్రూరు, జూన్ 2 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం గుర్తూరు జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో 19986..87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం కూడా ఒకసారి ఇలాంటి ఆత్మీయ సమ్మేలనాన్ని గొప్పగా జరుపుకున్నారు. మరలా రెండవసారి ఆదివారం మరోసారి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని గత స్మృతులను గుర్తు చేసుకొని గురువులను సన్మానించుకున్నారు. తమ గురువు , విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు గడల యాకయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రేగూరి వెంకన్న, గుమ్మడవెల్లి మనోహర్, మేరుగు మల్లేశం గౌడ్, కూరపాటి శ్రీనాథ్, లభిశెట్టి రవీందర్, పంజాల అశోక్, ఉమ్మ గాని సంపత్, మెరుగు ఎల్లగౌడ్, ఎం.సోమేశ్వర్ ,సుగుణ చారి, కాశీ జగన్నాథ్ , సోమయ్య, గుంటుక వెంకన్న, సత్తార్, అబ్దుల్ రహిమాన్, శంకర్, కృష్ణమూర్తి, టి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కేసముద్రం, జూన్ 02(ప్రజా జ్యోతి):** కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు స్థానిక మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జండా ఎగరవేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల అనంతరం సబ్బండ వర్గాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దుసుకుపోవాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందు వుండాలని ఆకాంక్షిస్తూ, కేసముద్రం మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఓలం రమేష్, సిహెచ్ వసంతరావు, మాజి ఉపసర్పంచ్ వెంకన్న, పోలేపాక నాగరాజు, ఎండీ ఆయబ్ ఖాన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ల గౌడ్,కల్లెం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,ముదిగిరి సాంబయ్య, సమ్మయ్య గౌడ్,ముల భులోక్ రెడ్డి, చీర వీరస్వామి,తరాల సుధాకర్, బాలు,ఎండీ నవాజ్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ తాజోద్దీన్, బాదవత్ సుమన్, వెలిశాల కమల్, ముజ్జూ షేక్,బన్నిషెట్టి వెంకటేష్, ఎండీ అలిమ్, కుమారస్వామి, యాదగిరి, పెద్దగొని రవి,మంకల సారయ్య, ఎలేందర్, బోడ విక్కీ, ధరంసోత్ సెవల్,ఆగే చిన్న వెంకన్న, ఉప్పునుంతల శ్రీను, మాల్సూర్, మెట్టు రవీందర్, రామచందర్,బల,బద్య,బాల్ మోహన్, మదా రమేష్, సుందర్ వెంకన్న,భదావత్ అమ్రూ, కృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలపల్లి వెంకట్ రెడ్డి, గండి శ్రీనివాస్, కొండ సురేష్, సమ సుధాకర్, నరేటి కొమరయ్య,సట్ల శ్రీనివాస్, కామగోని సారయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్, కళాధర్, శ్రవణ్, రాజేందర్, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల జూన్ 2, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన చెందిన ఎలవర్తి సోమయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ నేడు వారి కుటుంబ సభ్యుల పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, కాసారపు ధర్మరెడ్డి, బోనగిరి యాకస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, దవేరా అనిల్, గుగులోత్ రాజేందర్, పులిగిల్ల వెంకన్న, నర్సయ్య, కొంగరి ఉమేష్, యాకన్న, ప్రదీప్, సాత్విక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు.



**రాయపర్తి మండలం జూన్ 2 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఎగురావేసి మండల ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, పి. ఎ.సి.ఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబెర్ అశ్రఫ్ పాషా,రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు మైస వెంకటేశం, ఐత రవి, పిరని రాజు, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నరు.

## వర్ధన్నపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**వర్ధన్నపేట, జూన్ 02 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన తహాశీల్దార్ విజయసాగర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, సిలివేరు శ్రీధర్,కౌన్సిలర్స్ సుధీర్, రామకృష్ణ, రవీందర్, శ్రీనివాస్, చిటూరి రాజు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

## చిలుముల నరసమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన బలరాం నాయక్



**కేసముద్రం, జూన్ 02(ప్రజా జ్యోతి):** మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన చిలుముల నరసమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె పార్థివదేహానికి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలపల్లి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,నారాయణ రెడ్డి, బదవత్ సుమన్, క్రిష్ణ మూర్తి, బుర్ర నాగిరెడ్డి,కొమ్ము శ్రవణ్,పందుల సారయ్య, కొమ్ము వెంకన్న, శరంగం, శ్రీశైలం, ఉపేంద్ర చారి, మల్లేశం, కోటి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు ఉద్యమకారులకు సన్మానం

**కొడకండ్ల / జనగామ, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ చిత్ర పటా పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులు, జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## తొలితరం ఉద్యమకారులకు సన్మానం



**తొర్రూరు, జూన్ 2 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల లలో భాగంగా ఆదివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు ఇట్టె సోమారెడ్డి ఆవిష్కరించా రు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని ప్రకటించాలన్న డిమాండ్ తో1969 తొలి తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్న తొలితరం తెలంగాణా ఉద్యమ కారులు మన్నూరు కోటయ్య, పల్లా మోహన్ రెడ్డి లను విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూర్ యూనిట్ అధ్యక్షులు ఇట్టె సోమా రెడ్డి, కార్యదర్శి ఎం డి యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు వీరభద్రం, మాసిరెడ్డి, భూపాల్ రెడ్డి, రాజలింగం, జనార్దన్ రెడ్డీ, ఎల్లగౌడ్, సోమిరెడ్డి, మల్లయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు.

## సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత



**తొర్రూరు, జూన్ 2 ( ప్రజా జ్యోతి )** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని డిప్యూటీ డిఎంహెచ్వో గుండాల మురళీధర్ అన్నారు.స్థానికులు పారుపల్లి అప్పయ్య 20వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మాసిస్ట్ పారుపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని, కాలం చేసిన వారి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అవసరమని తెలిపారు. ఎన్నేళ్లు బ్రతుకు తామన్నది ముఖ్యం కాదని..ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదిస్తామన్నది ముఖ్యమని తెలిపారు. మరణానంతరం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాల్గొన్నారు. ఫార్మసిస్ట్ పారుపల్లి మహేష్ ప్రతి ఏడాది జన్మనిచ్చిన తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మీరాజ్ డాక్టర్ జ్వలిత, డాక్టర్ నందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయములో జెండా ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ

**వర్ధన్నపేట, జూన్ 02 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట పురపాలక సంఘం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గౌరవవందనం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ ,ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ మార్నేని రవీందర్ రావు , మున్సిపల్ వైస్ చైర్మన్ కొమాండ్ల ఏలేందర్ రెడ్డి , కమీషనర్ ఇ. జోనా , వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తోటకూరి రాజమణి, కొండేటి అనిత, భూక్య సరిత, పాలకుర్తి సుజాత,మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## అమరుల త్యాగం మరువలేనిది

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గుడిపాటి సైదులు

తుంగతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం మరవలేనిదని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ




దినోత్సవ సందర్భంగా తుంగతుర్తి మండల ప్రజలకు, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ స్వరాష్ట్రమై పదేళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భంలో రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.అమరుల త్యాగాలను వృథా పోనీయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పాలనను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత ఉపేందర్, డైరెక్టర్లు యాదగిరి, మసీదు, భిక్షం రెడ్డి, ఇదప్ప, రవీందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది యాదగిరి ఉమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గుడిపాటి నరసయ్య

తుంగతుర్తి,జూన్ 2 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ పిలుపు మేరకు మండల కేంద్రంలో మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం స్వీట్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నరసయ్య



మాట్లాడుతూ...నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని ఆంధ్ర రాష్ట్రం లో పార్టీ మనుగడ కోల్పోతుంది అని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన తల్లి సోనియా గాంధీ అన్నారు.తెలంగాణ ప్రజల కోరికలు నెరవేరాలి అంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్,పార్టీ జిల్లా నాయకులు పెండెం రామ్మూర్తి, నాయకులు మడ్డి కృష్ణమూర్తి, ముత్యాల వెంకన్న, కొమ్ము జోహార్, వీర బోయిన గంగరాజు యాదవ్, కటకం వెంకటేశ్వర్లు,సోమ్లా నాయక్, బొంకూరి నాగయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు పూలతో అందంగా అలంకరించి, ముగ్గులు వేసి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఫర్వీన్ కౌసర్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చామల రమణారెడ్డి, పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, సింగిల్ విండో కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, పశు వైద్యశాలలో డాక్టర్ రవి ప్రసాద్, ఏరియా హాస్పిటల్ లో సూపరెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడి జగ్గు నాయక్, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏ,ఈ రాము, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ రింగు కృష్ణ, డి ఆర్ డి ఏ కార్యాలయంలో ఏపీఎం నరసయ్య, నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మేనేజర్ శ్రావణ్ కుమార్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,గ్రామపంచాయతీ కార్యాలల్లో గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తాటికొండ సీతయ్య, బిజెపి కార్యాలయంలో గాజుల మహేందర్,జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే సాధించిన అభివృద్ధిని ఈ సందర్భంగా కొనియాడారు.



# మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగం మరువలేనిది

### ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)
ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో అశువులు బాసిన అమరవీరుల త్యాగం మరవలేనిదని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపీపీ కవిత రాములు గౌడ్ ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను సీతయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రత్యేక రాష్ట్రంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావించిన నాటి తెలంగాణ ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ మహాత్మాగాంధీ మార్గాన్ని అనుసరించి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చి దిద్దారని అన్నారు.ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తర్వాత తరం వారైనా బానిస బతుకులు అనుభవించకుండా స్వాతంత్ర్య జీవితాన్ని అనుభవించాలనే ఆశయంతో ప్రత్యేక తెలంగాణ పోరాటంలో ఎంతో మంది అశువులు బాశారన్నారన్నారు. ఆ మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ కెసిఆర్ కన్న కలలను నిజం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్యాగధనుల చరిత్రలను మలినం చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కెసిఆర్ చేసిన ఉద్యమాన్ని మరుగునపెట్టి సమాజంలో వైషమ్యాలను సృష్టించి రాజకీయంగా లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో అనేక ఒడిదొడుకులను తట్టుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పక్కాగా అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు,మండల ఉపాధ్యక్షులు మల్యాల రాములు, ఎండి షరీఫ్, దుర్గయ్య, మల్లెపాక వెంకన్న, రవికుమార్, రచ్చ నవీన్, వెంకన్న, మిర్యాల వెంకనర్సు మట్టపల్లి వెంకట్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన

### బి ఆర్ ఎస్ నాయకులు

భువనగిరి,మే 2(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ,భవన్ లో రాష్ట్ర సాధనకై అమరులైన వారికి యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ కేసిఆర్ పిలుపు మేరకు "తెలంగాణ దశాబ్ది ఉత్సవాల"ముగింపు సంధర్భంగా.అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం వద్ద,పుష్ప గుచ్చాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎందరో మహ నీయులు తమ ఆత్మ బలిదానాలు ఇచ్చారని ముఖ్యంగా,విద్యార్థుల బలిదానాల వల్లే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు. 10యేండ్లు కెసిఆర్ అధికారం లో ఉన్న ఏ నాడు ప్రజలకు రైతులకు ఇబ్బంది కలగకుండా కరెంట్ కోత లు నీళ్ల అవస్థలు లేకుండ పాలన సాగించారని గుర్తు చేసారు. అలాగే కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎంతో కృషి చేసారని అన్నారు.కెసిఆర్ తెచ్చి పెట్టిన రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ, రాజ్యాధికారం పొంది ప్రజలకు అమరులకు ఎటువంటి న్యాయం, చేయడం లేదని లిమోడీ




యోగి లాగా నామకరనా లు చేస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు.అలాగే విద్యుత్ లేక ఆసుపత్రి లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండే అర్హత కోల్పోయిందని రానున్న రోజుల్లో ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం లో ఎమ్మెల్సీ అభ్యర్థి బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలవడం,కాంగ్రెస్ పార్టీ పాలన పై ప్రజలకు ఎంత అసహనం ఉందొ ఇట్టే అర్థమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ ఇక్బాల్ చౌదరీ, ఇస్మాయిల్,కాజమ్ మాదారం రాము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి

### డీ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్

తుంగతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్ల క్రితం మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులు కాలపరిమితి ఈనెల 30 తో ముగుస్తుండడంతో నూతన అక్రిడేషన్



కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు సకాలంలో మంజూరు చేసేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు అన్ని కార్పొరేట్ ఇస్తాయి ఆసుపత్రిలో హెల్త్ కార్డులు చెల్లు బాటు అయ్యేవిధంగా విధంగా మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వీలైనంత త్వరలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు లేదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షులు గుండగాని రాము, సభ్యులు ఇరుగు సైదులు, దస్తగిరి, అండెం సైదులు, రమేష్, క్రాంతి కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా..ఎమ్మెల్యే బిఎల్ఆర్ సంచలన నిర్ణయం

- నియోజకవర్గం లోని అన్ని హైస్కూళ్లల్లో స్వీపర్లకు తన జీతం నుండి వేతనం చెల్లిస్తానంటూ హామీ
- ఊరు...వాడ....తండా పేరిట కొత్త కార్యక్రమానికి శ్రీకారం

మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజా జ్యోతి ): ఆయన ఓ సామాజిక సేవకుడిగా ప్రస్థానం ప్రారంభించి...ఎన్నో సేవా కార్యక్రమాలు



నిర్వహించారు... ప్రజల ఆధారాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి... ప్రజలకు ఏదో రకంగా సహాయం చేసి.... అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలంటూ... నిరంతరం తపించే గుణం ఆయన సొంతం ...ఆయనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.....బిఎల్ఆర్ గా అందరూ ఆప్యాయతతో పిలిచే ఆయన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సాక్షిగా ఆదివారం సంచలన ప్రకటన చేశారు. నియోజకవర్గంలోని 29 జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో పనిచేస్తున్న స్వీపర్లకు ప్రభుత్వం ఎమ్మెల్యేగా తనకిచ్చే జీతభత్యాల నుండి వేతనం అందజేస్తానని ప్రకటించాడు. గతంలో స్వీపర్లకు జీతాలు చెల్లించలేక విద్యాశాఖ వారిని పక్కన పెట్టింది.దీంతో ఆయా పాఠశాలల్లో పారిశుధ్యం లోపించి అపరిశుభ్రంగా తయారయ్యాయి. ఈ పరిస్థితులను తొలగించేందుకు ఎమ్మెల్యే చొరవ చూపి నిర్ణయం తీసుకున్నారు.తన ఎమ్మెల్యే పదవి కాలం ఉన్నంతవరకు స్వీపర్లకు జీతాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఊరు.. వాడ...తండా పేరిట నూతన కార్యక్రమానికి శ్రీకారం:– నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడేలా ఊరు, వాడ, తండా అనే నూతన కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు. వారంలో మూడు రోజులు నియోజకవర్గంలోని గ్రామాల్లో తండాలలో, ప్రతిరోజు సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని వార్డులలో పర్యటిస్తూ గత పది ఏళ్లుగా అక్కడ జరిగిన అభివృద్ధిని సమీక్షిస్తూనే, అక్కడ నెలకొన్న సమస్యల పై గ్రామస్తులు తో మాట్లాడి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గుర్తించిన సమస్యలపై అప్పటికప్పుడే అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పరిష్కార మార్గాలపై సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఆయా వార్డులు గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మొదలుపెట్టే ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ నూతన కార్యక్రమాల ప్రకటన పట్ల కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో

కోదాడ టౌన్ జూన్ 02 ( ప్రజా జ్యోతి)
కోదాడ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోదాడ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



సాధనలో అమరులైన వీరులందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుళ్ల పల్లి సురేష్, మండల చాపల శ్రీనివాసరావు, ఉప్పు గళ్ళ శ్రీనివాసరావు, రామ్మోహన్రావు ,సహదేవ్ ఉన్నారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు గుళ్ళపల్లి సురేష్ మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు మరో మాజీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు సజ్జ రామ్మోహన్రావు సోమపంగు సహదేవ్. ఏటుకూరిసురేష్ .చావా హరినాథ్. షేక్ బాబాషర్ఫుద్దిన్. ముత్తవరపు కోటేశ్వరరావు. బొల్లురామకృష్ణ. మాదాలరాంబాబు.నన్రారమేష్.బొౖరాహనమంతరావు. నువ్వులసుబ్బారావు.రామక్రిష్టారెడ్డి చంద్రశేఖర్ .ముత్తినేనిశేఖర్. బండారు అశోక్.చారీ ప్రసాద్.నరసింహారావు.ప్రవీణ్.తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు ఘనంగా నివాళులు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) ఆవరణలో ఉత్సవాలను యినంగా నిర్వహించారు.ముందుగా మహొద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ,ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద ఘనంగా కలెక్టర్,ఎస్పి,అదనపు కలెక్టర్లు నివాళులర్పించారు.తెలంగాణ జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహొద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు.ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వారి ఆశయాలు,ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మహిళా సంక్షేమానికి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి పరుచుటకు పెద్ద పీట వేశామని అలాగే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 86,498 మంది విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందిస్తున్నాని అదేవిదంగా పాఠశాలలు పున ప్రారంభం ముందే నోట్ బుక్స్,టెస్ట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతులు దేశానికే ఆదర్శంగా నిల్వలనే లక్ష్యం తో రైతు సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధి కై కృషి చేస్తున్నట్లు తెలిపారు.తదుపరి జెడ్పి హెచ్ ఎస్ సిరిపురం,బాలభవన్,శ్రీ చైతన్య స్కూల్,పాఠశాలల విద్యార్థులు చేసిన గీతాలకు ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే,ట్రైనీ ఎఎస్పీ రాజీవ్ మీనా, అదనపు కలెక్టర్లు సి. హెచ్.ప్రియాంక,బి.ఎస్. లత,సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,ఆర్.డి.ఓ వేణు మాధవ్,జిల్లా అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం




మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.బిజెపి సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఆనాడు సుష్మా స్వరాజ్ పార్లమెంట్ లో చేసిన పోరాటం కారణంగానే తెలంగాణ రాష్ట్రానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలి.ఆ సామాజిక న్యాయం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్,జిల్లా కార్యదర్శులు సలిగంటి శ్రీనివాస్,సంధ్యాల సైదులు,మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి తోనకునూరి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు నూకల శైలేందర్,మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో వాడవాడలా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ టౌన్ జూన్ 2 (ప్రజా జ్యోతి)
కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలని కోదాడ ఆర్డీఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. ఆదివారం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు.డివిజన్ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ అమర వీరుల కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీలో చేరిక



**రుద్రూర్, జూన్ 2 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని చిక్కడ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొండాల్ వాడి సాయిలు రుద్రూర్ మండల మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం తిరిగి బీజెపి పార్టీలోకి చేరారు. బీజేపీ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్, కేవీడీ సాయిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజెపి పార్టీ నాయకులు ఏముల గజేందర్, గణేష్, కటికే రామ్ రాజ్, వంజరి శ్రీను, వడ్ల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రుద్రూర్, జూన్ 2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం పదేళ్లు పూర్తి చేసుకుంది. జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ఇవాల్టితో తెలంగాణ ఆవిర్భవించి దశాబ్ద కాలం పూర్తవుతోంది. రుద్రూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్, జడ్పీటీసి నారోజీ గంగారాం, తహసీల్దార్ వెంకటేష్, ఆర్ ఐ నజీర్, ఎంపిడివో సురేష్ బాబు, మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, సోసైటీ చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, మాజీ సోసైటీ చైర్మన్ పత్తి రాము, సోసైటీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

– జాతీయ జెండాను ఆవిష్కరించిన విటల్ గౌడ్



**కోటగిరి, జూన్ 2, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను సిపిఐ పార్టీ కోటగిరి మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ జెండాను ఆదివారం ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశమును ఉద్దేశించి సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జుబాస్ రాములు, కోటగిరి మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్. మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం సకల జనులు పోరాట ఫలితంగా త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు తెలిపారు అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని వారు పేర్కొన్నారు. ఈ జెండా ఆవిష్కరణలో సిపిఐ నాయకులునల్ల గంగాధర్, జి రాజు, వన్నే రాములు, సున్నం హనుమాన్లు, పాషా, జలాల్, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేంత వరకు తన పోరాటం ఆగదు



**కోటగిరి, జూన్ 2, ప్రజా జ్యోతి.** వర్ని మండలంలోని జలాల్పూర్ తనకూ తన రెండు నెలల పాపకు న్యాయం జరిగేంత వరకు తన పోరాటం ఆగదని గుండవారి లగ్నేశ్వరి అన్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆమె నిరసన చేసి ,తనకు న్యాయం చేయాలంటూ వినతి పత్రాన్ని తహసిల్దార్ సాయిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు జలాల్పూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి రెండు సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంచి పెళ్లి చేసుకుంటానని, తనతో జీవనం కొనసాగించి, నాలుగు నెలల పాపకు జన్మనిచ్చారని తెలిపింది, పెళ్లి చేసుకుంటా అని మాయమాటలు చెప్పి, మోసం చేశాడని ప్రస్తుతం పెళ్లి చేసుకోమంటే ఇంకో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరింది. అనంతరం తాసిల్దార్ సాయిలు తోపాటు సిఐ జైస్ రెడ్డి తో మాట్లాడి ఫిర్యాదు ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆమె పత్రిక మూలంగా వివరించారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్ల పెళ్లి కోసం ఎలమంచిలి ఆర్థిక సహాయం



**కోటగిరి, జూన్2,ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా కోటగిరి, పోతంగల్, ఉమ్మడి మండలంలోని జల్లపల్లి గ్రామానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి కాంగ్రెస్ పార్టీ తరపున తమ వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకులు 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జల్లపల్లి ఫారంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మహబూబ్ కుమార్తె అస్మా బేగం వివాహానికి హాజరై 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. దామరంచ సొసైటి చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఇక్బాల్, ఎంపీటీసీ బక్క నారాయణ, వర్ని మండల ఉపాధ్యక్షులు రెడ్డి, రాంబాబు, మొయినుద్దీన్, యశ్వంత్, అబ్దుల్లా, బాబీ సెట్, తస్లీమ్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోటగిరి జూన్ 2, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రం పదేళ్లు పూర్తి చేసుకుంది. జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ఇవాల్టితో తెలంగాణ ఆవిర్భవించి దశాబ్ద కాలం పూర్తవుతోంది. కోటగిరి, పతంగల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయం యువ శ్రీనివాసరావు, కోటగిరి బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్ గ్రామ పంచాయతీ కార్యాలయం సెక్రెటరీ, అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుప్రియ,, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులచే జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభుత్వ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా పోరాటాలు నిర్మిద్దాం

– పీఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి గోదావరి పిలుపు




**సిరికొండ, జూన్ 02 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** ప్రగతిశీల మహిళా పోరాటాలు నిర్మిద్దాం అని, మహిళాలు ఎదురకొంటున్న అన్నీ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడదాం అని పిఓడబ్లు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి పిలుపునీచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్ 2,3 తేదీల్లో జరగుతున్న పిఓడబ్లు రాష్ట్ర, రాజకీయ శిక్షణ తరగతులకు సిరికొండ, నిజామాబాద్ లనుండి పిఓడబ్లు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి ఆధ్వర్యంలో ఆదివారం మహిళా బృందం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు... మహిళాలపై నేడు అత్యాచారాలు, హత్యలు పెరుగిపోయాయని,మోడీ అధికారంలోకి వచ్చాక మహిళాపై మరిన్ని దాడులు పెరిగాయాని, దేశంలో మనువాదంను అమలు చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. భేటీ బచావో అంటు మణిపూర్ లో అర్ధానగ్నంగా మహిళలను చిత్రహింసలు పెడుతూ ఊరేగించడం బిజెపి ప్రభుత్వం ఆటవీక సంస్కృతికి నిదర్శనం అన్నారు. మహిళాలు అంటేనే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. బిజెపి మత, ఉన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సూర్యాపేటలో జరుగుతున్న రాష్ట్ర, రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ చింతలక్ష్మి, కామ్రేడ్ సుసేన నగర్ (ఆర్ ఆర్ ఆర్ పంక్షన్ హాల్)లో జూన్ 2,3 తేదీల్లో జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మహిళాలు రాజకీయ చైతన్యం పెంపొందించుకొని పోరాడాలి అని ఆమె కోరారు. మహిళా బృందంలో పిఓడబ్లు జిల్లా ఉపధ్యక్షురాలు జి.సత్తేమ్మ, డివిజన్ అధ్యక్షురాలు పి. రమ,మండల నాయకురాలు ఆర్. పుష్పలత, జిల్లా నాయకురాలు బి.నాగమణి ఎస్.నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరపోచమ్మ పండుగ



**సిరికొండ జూన్ 2 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని పోతునూరు గ్రామంలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ కుల సంఘాలు మరియు గంగపుత్రుల ఆధ్వర్యంలో ఘనంగా ఊర పోచమ్మ పండుగను నిర్వహించారు. ముందుగా మహిళలు బోనాలు మంగళహారతులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి మొక్కలు పీల్చుకున్నారు అనంతరం గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలోని పిల్లా జెల్లా, ముసలి ముతక, గొడ్డు గోదా చల్లంగా చూడాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు గ్రామంలో తలెత్తకుండా గ్రామాన్ని రక్షించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి మేకలతో బలి సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిపాల్ ప్రభాకర్ కొప్పెర లింబన్న కూనారపు నాగరాజు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**కోటగిరి, జూన్ 2, ప్రజా జ్యోతి.** నిజాంబాద్ పార్లమెంటు తెలుగు యువత బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అనుకూలంగా తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారికి తెలంగాణకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని లేఖ రాయడం జరిగింది అందుకు అప్పటికి కింద ప్రభుత్వం ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ లేఖను అంగీకరించి తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ కూడా మద్దతు తెలపడంతో ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపిన ఏతొండ రాజేందర్ ఈసందర్భంగా ముందుగా ఎన్టీఆర్, మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూల మాలలు వేసేనారు తెలంగాణ సాధనలో అమరులైన అమ రవీరులకు ఘనంగా నివాళులు అర్పించినారు ఎందరో అమర వీరుల పోరాట ఫలితంగా తెలంగాణ సాధించు కోవడం జరిగింది ప్రజల ఆకాంక్షలు మాత్రం గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలకు ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదు అని ఆయన మండిపడ్డారు నాడు తెలంగాణను దోచుకున్నారని కెసిఆర్ పదే పదే ఆరోపించినవారే పదేళ్లు అధికారం చేపట్టి అధికారంలో వున్న కుటుంబ పార్టీ సభ్యులే లక్షల కోట్లు దోపిడీకి పాల్పడింది ఒక్క కె. సి.ఆర్. కుటుంబమే బాగుపడ్డది తప్ప మరొకరు బాగుపడలేదు, నిరుద్యోగులకు కనీస న్యాయం జరగలేదు, ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదు, రైతాంగం ధోపిడికి గురైనారు, అబివృద్ధి పేరిట కట్టిన మేడిగడ్డ, ఇతర ప్రాజెక్టులు కూలిపోవడం సిగ్గుచేటు అక్కరకు రాకుండ లక్షల కోట్లు వృధా అయ్యే పరిస్థితి వస్తున్న కెసిఆర్ ఇంకా సిగ్గులేకుండ మట్లాడడం సిగ్గుచేటు కె సి అర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసినారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సిరికొండ, జూన్ 2 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని



అన్ని గ్రామాలలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొన్ని సంవత్సరాల నిరీక్షణ, ఎంతోమంది ప్రాణాల త్యాగాలతో సాదించుకున్న తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నారు మండలంలోని చిన్న వాల్గోట్, కొండాపూర్, హుస్సేన్ నగర్, గడ్కోల్,, న్యావనంది, రావుట్ల, మైలారం, చీమనుపల్లి, పెద్ద వాల్గోట్, కొండూరు, రామడుగు, తూంపల్లి, ముషీర్ నగర్, పోతునూర్ తదితర గ్రామాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 02** మాక్లూర్ మండలంలోని అన్ని గ్రామాలు ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలలో రాష్ట్ర



అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షబ్బీర్ జాతీయ జెండాను ఎగురావేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మస్త ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మస్తా ప్రభాకర్,ఎంపీడీఓ క్రాంతి, తహసీల్దార్ షబ్బీర్,ఉప తహసీల్దార్ పద్మ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,ఏపిఓ ఓంకార్,అధికారులు,పోలీసు సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 02 :** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రెంజల్ మండలం కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పూజ, యజ్ఞ హెూమ కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఆదివారం బోనాలతో గ్రామంలోని ముదిరాజ్ కులస్తులందరూ బోనాలతో ఊరేగింపు చేపట్టి ఆలయానికి చేరుకొని నైవేద్యాలను సమర్పించి ఏటలను బలి చేపట్టారు. గ్రామంలో పాడిపంట, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలంటూ కోరుతూ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు అంజయ్య, నాగరాజు, పోశెట్టి, ఎల్లప్ప ,సాయిలు, హనుమాన్లు, రాములు, మధు, సర్వ పెద్ద మనుషులు భోజన్న, నరసయ్య, మోహన్న, రాము, సాయిలు, సతీష్, గంగాధర్, మోహన్, ముదిరాజ్ సంఘం మహిళలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 02** మండలంలోని మాణిక్ భండారు గ్రామానికీ చెందిన గుండరం సురేశ్ వయస్సు 43 ఆర్థిక సమస్యలతో బాధపడుతూ పురుగుల మందు తాగడం జరిగిందని పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతూ ఆదివారం మరణించడం జరిగింది. భార్య గుండరం మానస పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గంగాధర్ తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 02 :** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ఇసుక టిప్పర్ను పట్టుకున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా రెంజల్ మండలంలోని పేపర్ మిల్ ప్రాంతంలో అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ఇసుక టిప్పర్ను సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుకున్న ఇసుక టిప్పర్ల పోలీస్ స్టేషన్కు తరలించి సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఝరాసంగం, జూన్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల కేంద్రం పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో మంది అమరులు అయ్యారని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం టౌన్ ప్రెసిడెంట్ ఎజాజ్ బాబా, నాయకులు నాగన్న పటేల్, కృష్ణ నర్సిములు, బలరాజ్, సంగమేశ్వర్, హమీద్, యేసయ్య, ప్రభాకర్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల..దశాబ్ది వేడుక



**పాపన్నపేట,జూన్ 2(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సకారం అయింది.స్వరాష్ట్రం తెలంగాణ సిద్ధించి పదేండ్లు అయింది. జూన్ 2 అదివారం రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాన్ని పరిష్కరించుకొని మండల వ్యాప్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చందన రెడ్డి,తహసీల్దార్ కార్యాలయం వద్ద లక్ష్మణ్ బాబు,ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఈఓ కార్యాలయం వద్ద ఆలయ చైర్మన్ బాలాగౌడ్,మండల కేంద్రం పాపన్నపేటలో భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు జాతీయ జెండాను ఎగురవేశారు.ఇందులో భాగంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు,పాపన్నపేట ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,కో ఆప్షన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 2** కౌడిపల్లి మండల కేంద్రమైన కౌడిపల్లిలో మండల పరిధి ఆయా గ్రామ పంచాయతీలలో ఆదివారం రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు .మండల కేంద్రమైన కౌడిపల్లి లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆంజనేయులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రాజు నాయక్, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి ,పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డి ఈ అమరేష్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగమేశ్వర్, వెటర్నరీ ఆసుపత్రి వద్ద డాక్టర్ రాజు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖ అధికారులు మండల గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ స్పెషల్ ఆఫీసర్స్ పతాకావిష్కరణ చేశారు దశాబ్ది విజయవంతం చేయారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కవిత అమర్ సింగ్, ఎంపీడీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా దేవులపల్లి ఎంపీటీసీ క్యాడం జ్యోతి రాజు నాయకులు శివాంజనేయులు కిషోర్ గౌడ్ అమర్ సింగ్ ఆయా శాఖల అధికారులు మండల పరిధి గ్రామాలసర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయనికి పోటెత్తిన భక్తులు

**కౌడపల్లి ప్రజా జ్యోతి జూన్ 2** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారి శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభి షేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆలయ ఈవో రంగారావు ,ఆలయ కమిటీ డైరెక్టర్లు సకల సౌకర్యాలను కల్పించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు



# మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరింది

* ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
* జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : 2 జూన్ : ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర దశాబ్దాల కల నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ, రాజేష్ , ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించిన కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించుకుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలురాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటాపాటలతో అలరించారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు



**జహీరాబాద్, జూన్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆవిర్భావ సంబరాలలో భాగంగా జహీరాబాద్ టీఎన్జీవో భవనము పై జాతీయ జెండాను విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత జరిగిన సభలో తొలిదశ ఉద్యమము 1969లో 369 మంది విద్యార్థులు యువకులు పోలీస్ కాల్పుల్లోతమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. తదుపరి పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజా సమితి పార్టీని స్థాపించి పార్లమెంట్ ఎన్నికలలో ఘనవిజయం సాధించారు. 1969 లో తెలంగాణ ఉద్యమం ఉధృతస్థాయికి చేరిన సందర్భంలో విద్యార్థులు, యువకులు సంగారెడ్డి జైలు నిండిపోవడంతో కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జైలులో విద్యార్థులను, యువకులను నిర్బంధించారని తెలిపారు. 1969 లో జరిగిన ఉద్యమంలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఏ పదవిని స్వీకరించబోనని శపథం చేశారు. మలిదశ ఉద్యమంలో జలదృశ్యము నందుగలతన నివాసంలో కెసిఆర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీని స్థాపించారు. మలిదశ ఉద్యమంలో ఎముకలు కొరికే చలిలో కూడా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేశారు మలిదశ ఉద్యమంలో సాగరహారం, మిలియన్ మార్చ్, ధర్నాలు రాస్తా రోకోలు, పెన్డౌన్, వంటావార్పు, రైలు రోకో కార్యక్రమాలను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ, మరియు విద్యుత్ శక్తి (ఎలక్ట్రిసిటీ) కార్మికులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నందు కు పోలీసులు వారిని నిర్బంధించి కేసులు నమోదు చేశారని తెలిపారు. మలిదశ ఉద్యమంలో లక్ష్మణ్ హోతి (బి), ఇశాంత్ రెడ్డి (బసంత్ పూర్ ), నాగిరెడ్డి హోతి (కే ) బక్కా రెడ్డి అల్గోల్ అమరులై నారని తెలుపుతూ నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో సంగమేశ్వర ప్రసాది, నారాయణరెడ్డి, పటేల్ రాజేందర్ రావు మహమ్మద్ అబ్దుల్ అజముద్దీన్, బాబురావు జోషి ప్రసంగించారు. మరియు చంద్రశేఖర్, మహబూబ్ గోరి ,మారుతీ రావు, నర్సింలు, షౌరహమతుల్లా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

- ఎంపీపీ పురం నవనీత రవి



**మనోహరాబాద్, జూన్ 02 ( ప్రజా జ్యోతి )** ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ ఆదివారం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎంపీపీ పురం నవనీత రవి మాట్లాడుతూ ఎందరో యోధులు ఉద్యమాలు చేసి తెలంగాణ కోసం త్యాగాలు చేసి 1200 మంది విద్యార్థుల బలిదానమే ఈరోజు తెలంగాణ అని గుర్తు చేశారు.ఎన్నో దశాబ్దాల కళ నెరవేరింది తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి. పది సంవత్సరాలు పూర్తవుతున్న కల సహకారం 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన కళ నెరవేరిందని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి, అన్నారు. ఎందరో యోధులు తెలంగాణ కోసం పోరాటం చేసి కల సహకారం చేసుకోవడం మన తెలంగాణ రాష్ట్ర ప్రజల గొప్పతనం అని ఎంపీపీ పురం నవనీత రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హోతి (బి) గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



* బిజెపి జహిరాబాద్ మండల్ అధ్యక్షులు యం.జి.దుర్గయ్య

**జహీరాబాద్, జూన్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ మండల్ లోని హోతి (బి) గ్రామంలో బిజెపి జహీరాబాద్ మండల్ అధ్యక్షులు యం.జి.దుర్గయ్య అధ్యకతన జాతీయ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదే విధంగా తెలంగాణ ఇచ్చిన సుష్మా స్వరాజ్ కి అమర వీరుడు లక్ష్మణ్ యాదవ్ కి నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగు పెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విశ్వనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సంగారెడ్డి బిజెపి నాయకులు జగనాథం, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, జగన్నాథ్, అంజన్న, కృష్ణ యాదవ్, విష్ణు, వీరన్న పటేల్, శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న భూ తగదాలు

* భూవివాదాల విషయంలో జోక్యం చేసుకున్న వారి పై చర్యలు
* జహీరాబాద్ సీఐ రాజ బోయిన రవి



**జహీరాబాద్, జూన్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆదివారం జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భూ తాగదాల విషయంలో బయటి వ్యక్తులు, ప్రజలను బెదిరింపు లకు గురిచేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.రవి తెలిపారు. భూ వివాదాల విషయాలలో, ఇంటి స్థలాల విషయాలలో ఎవరైనా బయటి వక్తులు లేక గ్యాంగ్ లు జహీరాబాద్ మరియు చుట్టుప్రక్కల గ్రామాలు అనగా కోహీర్, మొగుడం పల్లి మరియు జహీరాబాద్ మండల్లాలో గ్యాంగులు గా ఏర్పడి వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు, భూ క్రయ, విక్రయాల విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతు భూముల తగాదాల విషయంలో రియల్ ఎస్టేట్ దందాలు, సెటిల్ మెంట్లు చేయడం, ప్రజల ధన ప్రాణ మాన, సుఖశాంతు లకు భంగం కలిగించినట్లు అయితే వారిపై చట్ట పరమైన తీవ్ర చర్యలు తీసుకుంటామని వారిపై పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేస్తామని, తెలిపారు. పోలీస్ స్టేషన్ లలో దాదాపు వచ్చే కేసులన్నీ భూ వివాదాలకు సంబందించినవే వుంటున్నాయని ,భూ వివాదాలు పోలీసులు పరిష్కరించరు అని ప్రజలకు ఎంత చెప్పిన వినకుండా గ్రామాలలో అమాయక ప్రజలను రియలఎస్టేట్ వ్యాపారుల బెదిరింపులు, దందాల వల్ల ప్రజలు పోలీస్ లను ఆశ్రయిస్తున్నారని తెలిపారు అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని, భూ తాగాదాలు కేసులన్నీ సివిల్ కోర్ట్ లో పరిష్కరించు కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జహీరాబాద్ టౌన్ సర్కిల్ ఎస్ఐ లు లక్షమా రెడ్డి, ప్రసాద్, కృష్ణ, నరేష్ లు పాల్గొన్నారు.

## గాలి బీభత్సవం

* అంధకారంలో శివ్వంపేట



**శివ్వంపేట ప్రజాజ్యోతి;** శివ్వంపేట మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలుల బీభత్సవానికి శివ్వంపేట మండల కేంద్రంలో పలు ప్రధాన రోడ్డుపై చెట్లు కరెంటు స్తంభాలపై విరిగిపడడంతో,ప్రధాన రోడ్ల గుండా రాకపోతే నిలిచిపోయాయి,తక్షణ స్పందించిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ పులిమామిడి నవీన్ గుప్తా ప్రధాన రోడ్లపై పడిన చెట్లను శివంపేట గ్రామ స్పెషల్ ఆఫీసర్,కార్యదర్శి తో మాట్లాడి చెట్లను తొలగించడంతో రాకపోకలు సజావుగా సాగాయి,సబ్ స్టేషన్ పై టవర్ పడడంతో ఆదివారం రాత్రి కరెంటు లేక ప్రజలు నాన్న అవస్థలు పడ్డారు,కరెంటు పై లైన్మెన్ రమేష్ ను వివరణ కోరగా,,,, సబ్ స్టేషన్ పై టవర్ పడడంతో విద్యుత్కు అంతరాయం కలిగిందని,మండల కేంద్రంలోనూ పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడ్డాయని,వాడిని తొలగించి విద్యుత్ను పునరుద్ధరిస్తామని తెలిపారు,

## అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం

**పాపన్నపేట,జూన్ 02(ప్రజాజ్యోతి ):** 18 సంవత్సరాల అనంతరం స్నేహితులందరూ ఒక్కటయ్యారు.మండల పరిధిలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అట్టహసంగా నిర్వహించారు.పాఠాలు బోధించిన గురువులను గోపాల్ రావు,వికాస్,రూపాదేవి,సద్దాం శాలువాతో ఘనంగా సన్మానించారు.2005-06 విద్యాసంవత్సరంలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, శివరాజ్, సీతారాములు, శంకర్, సంతోష్, విద్యార్థులు శ్రీహరి, గోపాల్, శ్రీకాంత్, వెంకటేశం, షఫీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ కీలక పాత్ర



**చేర్యాల ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగడి బజార్ లోని జాతీయ జెండాను అందె అశోక్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయస్థాయిలో ఒకే మాట ఒకే బాటగా నిర్ణయం తీసుకొని అనేక అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా రాష్ట్రం సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిల్ యాదగిరి, డిహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సీపీఐ మండల నాయకులు నంగి కనకయ్య, ఏఐటీయూసీ మండల గజ్జల సురేందర్, రజిత, మౌనిక, ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులు

**చేర్యాల ప్రజాజ్యోతి:** చేర్యాల మండల కేంద్రంలోనితెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా భాగంగా తెలంగాణ పోరాటంలో అమరులైన యోధులను గుర్తుచేసుకొని నివాళులర్పిస్తూ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను చేర్యాల సిఐ శ్రీనివాస్ ఎస్ఐ దామోదర్ ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇటీవల డాక్టరేట్ పొందిన కానిస్టేబుల్ సుభాష్ ను చేర్యాల సిఐ ఎల్ శ్రీను, ఎస్ఐ దామోదర్ శాలువాతో సత్కరించి సన్మానించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం..

### – ఉద్యమకారులను సన్మానించిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్

పరిగి, జూన్ 02 : (ప్రజా జ్యోతి)
పరిగి పురపాలక కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసారు.







తెలంగాణ ఉద్యమం ఎన్నో పోరాటాలతో ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాకారం అయ్యిందని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో పోరాడిన అప్పటి పరిగి పట్టణానికి చెందిన యువకులు ఇప్పటి యువ కౌన్సిలర్లు రవికుమార్, రవీంద్ర, మునీర్ లను చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరవింద్ రావు, జడ్పీటీసీ హరి ప్రియ ప్రవీణ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి కౌన్సిలర్లు జాక్ రవికుమార్, మునీర్, ఎదిరె కృష్ణ, నాగేశ్వర్, రవీంద్ర, వెంకటేష్, అన్వర్ సైట్, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ రెడ్డి, ఎర్రగడ్డ పల్లి జగన్, సర్వర్, ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ పల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

పరిగి, జూన్ 02 (ప్రజా జ్యోతి):
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామపంచాయతీలో పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



భూమన్న గారి పరశురాం రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచుకున్నారు. అదేవిధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## గుంతలు ఏర్పడిన రోడ్డు కు మరమ్మతు చేయించిన ఎస్ఐ సంతోష్ కుమార్

పరిగి, జూన్ 02(ప్రజా జ్యోతి):
పరిగి పట్టణంలోని కోర్టు చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వెళ్లే రోడ్డులో



పెద్దగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదివారం పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తన సొంత డబ్బులతో ఆ గుంతలు అన్నింటిని దగ్గరుండి పూడించారు. ఈ రోడ్డుపై నుండి వెళ్లే వాహనదారులకు గుంతల వలన ప్రమాదాలు జరిగేవని, ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు రోడ్డు మరమ్మతు చేయించడం జరిగింది అని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## రేగొండి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పెద్దేముల్.జూన్ 02 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దేముల్ మండలం రేగొండి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ విజయమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పార్టీలకు అతీతంగా ఉద్యమకారులకు గుర్తింపు**

**గత వైభవ జ్ఞాపకం.. దశాబ్దాల ఉత్సవం**

**వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు**

**తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఎగిరిన జెండా**

**తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు జరిపిన తహసీల్దార్ ప్రభులు**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 2 :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం..ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం.. అన్న గీతాలాపన అన్నిచోట్ల ప్రతిధ్వనించింది..జై తెలంగాణ అన్న నినాదం అందరి నోటా వినిపించింది..తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన తొలి,మలిదశ ఉద్యమకారులను గౌరవించుకుంటూ తహసీల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో దశాబ్ద ఉత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతమైంది.

ఉద్యమకారులతోనే భవిష్యత్తు..

ఒకనాడు స్వాతంత్ర ఉద్యమంతో తెల్లదొరలను




తరిమి కొట్టి మన దేశాన్ని నిలబెడితే,తర్వాత కాలంలో తెలంగాణ పోరాటం ద్వారా ఉద్యమకారులు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అలాంటి వారికి సముచిత గౌరవాన్ని ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఎందరో అమరవీరుల త్యాగాలు,ఎందరో ఉద్యమకారుల పోరాటాలతో సాధించిన తెలంగాణలో అంది వచ్చిన పదవిని అలంకారప్రాయంగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేసి వారి పోరాటాలకు సార్థకత చేకూరుస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ... తొలి దశ ఉద్యమంలో ఎంతో మంది వీరులు చేసిన కృషిని వివరించారు.ఉద్యమాలలో పాలుపంచుకొని శ్రమించిన ఉద్యమకారులకు కనీస గుర్తింపు కరువైందని,కాంగ్రెస్ పార్టీ వచ్చాక సముచిత గౌరవం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమర వీరులు జైలుకు కూడా వెళ్లి నానా కష్టాలు అనుభవించారన్నారు.ఎంత చేసినా అప్పట్లో ఇందిరాగాంధీ కరుణించలేదని,ఇప్పుడు మాత్రం మహాతల్లి సోనియాగాంధీ తెలంగాణ బాధను అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. జడ్పీటీసీ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతుంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు, నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు సమకూర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా



తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,సినియర్ అసిస్టెంట్ లింగప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్, జడ్పీటీసీ రాందాస్ నాయక్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి,గ్రామ పెద్దలు కొత్త రంగారెడ్డి, శివకుమార్, పాల నర్సింలు, ఎరుకలి కృష్ణయ్య,పోలీస్ బృందం, ఆయ పార్టీల రాజకీయ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఓలెడ్ పెన్ డిస్ ప్లే వాకోమ్ మూవింక్ ను లాంచ్ చేసిన వాకోమ్

శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి): ఇండియా – డిజిటల్ పెన్,ఇంక్ సొల్యూషన్స్ యొక్క ప్రముఖ ఆవిష్కర్త వాకోమ్ తన మొట్టమొదటి ఓలెడ్ పెన్ డిస్ ప్లే.. వాకోమ్ మూవింక్ ను



నేడు లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది.సృజనాత్మకత గల వృత్తి నిపుణులు, డిజిటల్ ఆర్టిస్టులు,డిజైన్ స్టూడెంట్ల అవసరాలకు అనుగుణంగా ఓలెడ్ పెన్ ను రూపొందించినట్లు పేర్కొంది.వాకోమ్ ప్రో పెన్ 3 అందించే ప్రొఫెషనల్ పెన్ అనుభవంతోపాటు అద్భుతమైన 13.3” అంగుళాల పూర్తి హెచ్ డి ఓలెడ్డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా కనబడే, అల్ట్రా లైట్, పోర్టబుల్ పరికరమైన వాకోమ్ మూవింక్ సరికొత్త ఉత్పత్తి కేటగిరిలో అందుబాటులో ఉండే ధరకే దొరుకుతుంది. ఎందుకంటే ఇది అనేక ఆపరేటింగ్ సిస్టమ్ లపై పనిచేస్తుంది కాబట్టి వినియోగదారులు దీని పనితీరు, కచ్చితత్వం మరియు ప్రధాన ఆపరేటింగ్ సిస్టమ్ పై ఏ మాత్రం రాజీపడనవసరం లేకుండా అన్ని సాఫ్ట్ వేర్ అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుంది.వాకొమ్ అద్భుతమైన తన కొత్త ఉత్పత్తిని లాంచ్ చేయడం ద్వారా డిస్ ప్లే టెక్నాలజీ రంగం యొక్క భావితరంలోకి అడుగుపెట్టింది.అద్భుతమైన 13.3” అంగుళాల,పూర్తిస్థాయి హెడ్ ఓలెడ్ డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా ఉండే, అల్ట్రాలైట్, దృఢమైన వాకోమ్ మూవింక్.డ్రాయింగ్, ఇంకింగ్ ను తన మూవింగ్,పోర్టబులిటితో ఏకం చేస్తుంది. పనితీరులో ఏమాత్రం రాజీ పడకుండా కచ్చితత్వంతో పనిచేస్తుంది అని వాకోమ్ ఇండియా డైరెక్టర్ రాజీవ్ మాలిక్ అన్నారు.వాకోమ్ మూవింక్ అనేది ఆకట్టుకునే సున్నితమైన పెన్ టిల్ట్ డిటెక్షన్ తో శక్తిమంతమైన బ్రష్ స్ట్రోక్ ల నుండి సున్నితమైన గీతల వరకూ విస్తృత శ్రేణి కళాత్మక భావ వ్యక్తీకరణలను అందించే వాకోమ్ ప్రో పెన్ 3 యొక్క అంకితభావంతో కూడిన వెర్షన్. పెరిగిన పెన్ డిటెక్షన్ ఎత్తు, కనిపించని పారలాక్స్ తోపాటు వేగమైన ప్రతిస్పందన సమయాన్ని వాకోమ్ మూవింక్ సాధిస్తుంది.విండోస్, మాక్ ఓఎస్, క్రోమ్ ఓఎస్ మరియు ఆండ్రాయిడ్ ఆరేటింగ్ సిస్టమ్ లకు వాకోమ్ మూవింక్ అనుకూలంగా ఉంటుంది.సపోర్ట్ చేయబడిన రిమోట్ డెస్క్ టాప్ కనెక్షన్లపై పనిచేయడాన్ని మెరుగు పరిచే వాకోమ్ బ్రిడ్జ్.. వాకోమ్ మూవింక్ కు పూర్తి మద్దతు అందిస్తుంది. వాకోమ్ మూవింగ్ 13 రూ.72,999 ధరకు లభిస్తుంది.

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించుకోవడం చాలా గర్వకారణం

### సీపీఐ విలేకరులు, ఉద్యమకారులు వెల్లడి

కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జగతగిరిగుట్ట లో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమంలో





పాల్గొన్న విలేకరులను, తెలంగాణ యువజనం నాయకులను, స్థానిక నాయకులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షత వహించగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, ఏసురత్నం లు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యమకారులను సన్మానించారు తెలంగాణ రాష్ట్రం కోసం జగతగిరిగుట్ట నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించిన విలేకరులు డప్పు రామస్వామి,నరేందర్ రాజు,శేషారెడ్డి,యాకయ్య,నరేందర్ గుప్తా, సాయిబాబా తెలంగాణ యువజనం సభ్యులు గణేష్,ప్రవీణ్,స్థానిక నాయకులు యాకయ్య, నరేందర్ రెడ్డి,దత్తాత్రేయ,విఠల్ రాములు,మహేష్ లను, సీపీఐ,ప్రజానాట్యమండలి నాయకులు స్వామి, హరినాథ్ వెంకటర్స్ కృష్ణ, భాస్కర్, సహదేవరెడ్డి,సాయిలు ను శాలువతో సన్మానించడం జరిగింది. మొదట జాతీయపథకాన్ని ఉమమహేష్ అవిష్కరించి ప్రజానాట్యమండలి కళాకారులు జయజయహే పాటతో సభ ప్రారంభం కాగా ప్రవీణ్ ఆహ్వానించగా,సహాయ కార్యదర్శి దుర్గయ్య వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ స్థానిక ఉద్యమకారులను గుర్తించి సన్మానించడం చాలా గర్వకారణంగా ఉందని ఆ ప్రయత్నం చేసిన సీపీఐ ఒక్క గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్నదని అందుకు అభినందనలు తెలిపారు.రానున్న రోజుల్లో అందరిని ఏకతాటిపైకి తోసుకువచ్చి ఇలాంటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవలని, అందరి అభిప్రాయాలను పుస్తక రూపంలో తీసుకువచ్చి ప్రజలకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ కౌన్సిలర్ నర్సయ్య, చంద్రయ్య,చారి,నర్సింహ, బాబు,ప్రభాకర్,నర్సింహారెడ్డి, భీమేష్,భాగ్యమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంక్ అభివృద్ధి కోసం నిరంతర కృషి

**కొండమల్లేపల్లిలో పోచంపల్లి బ్యాంకును ప్రారంభించిన బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం**

**దినదిన అభివృద్ధి చెందుతూ నేడు 10వ శాఖ ప్రారంభం**

మహేశ్వరం, జూన్ 02, (ప్రజా జ్యోతి )
ఖాతాదారులకు నమ్మకం భద్రత పోచంపల్లి బ్యాంకు భరోసా కల్పిస్తుందని పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం అన్నారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి లో పోచంపల్లి బ్యాంకు వారి 10 వ శాఖను బ్యాంకు పాలకవర్గంతో కలిసి బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్బిఐ అనుమతితో బ్యాంక్ నిబంధనలు పాటిస్తూ పోచంపల్లి బ్యాంక్ 1997 లో పోచంపల్లి గ్రామం నందు ప్రారంభించడం జరిగిందని దిన, దిన అభివృద్ధి చెందుతూ సింగల్ డిజిట్ నుండి డబుల్ డిజిట్ గా మారినందుకు బ్యాంక్ చైర్మెన్ కర్నాటి వెంకట బాల సుబ్రమణ్యం సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా బ్యాంక్ ప్రారంభించినప్పుడు 6,25,000/- షేర్ క్యాపిటల్ ప్రారంభించి ప్రస్తుతము 8000 మంది షేర్ హోల్డర్స్ 7 కొట్ల షేర్ కాపిటల్ తో వ్యాపారం చేస్తూ సుమారుగా లక్ష మంది ఖాతాదారులతో 330 కోట్ల వ్యాపారంతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. బ్యాంక్ సేవలు ఐఎంపిఎస్, మొబైల్ బ్యాంకింగ్,యూపిఐ, రిజిస్ట్రేషన్స్, నెట్, నెఫ్ట్, ఆర్టిజిఎస్,పొదుపు ఖాతాలు, కరెంట్ ఖాతాలు, రుణ సౌకర్యం, గోల్డ్ లాకర్స్, వ్యాపార రుణాలు బ్యాంకు అందిస్తున్న సేవలను కాపాతాలు సద్వినియోగం చేసుకోవాలని కర్నాటి వెంకట బాల సుబ్రమణ్యం కోరారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, షేర్



హోల్డర్, అందరు సహకారాలతో బ్యాంకు అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, బ్యాంకు వైస్ చైర్మెన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్స్ ‘సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క క్రిష్ణ,పున్న లక్ష్మీనారయణ,కొండమడుగు ఎల్లస్వామి,కడవేరు కవిత, రాపోలు వేణు , పిల్లలమర్రి అర్చన, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మల్లేపల్లి బ్రాంచి మేనేజర్ పులిజాల సతీష్, చౌటుప్పల్ బ్రాంచి మేనేజర్లు కడవేరు రాజు, టి సి ఎస్ రెడ్డి, పార్థు నాయక్, చీజేళ్ళ వేంకటేశ్వర్లు,వనపర్తి మురళి, జ్ఞానేశ్వర్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

దోమ జూన్ 2 ( ప్రజా జ్యోతి) :
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకను గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ, ప్రైమరీ స్కూల్, హై స్కూల్, అంగన్వాడి కేంద్రం దగ్గర జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా మోత్కూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి , మండల విద్యాశాఖ అధికారైన హరిచందర్ మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల పోరాటము





ఎంతోమంది విద్యార్థులు ఆత్మబలి దానాల వల్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని,ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కు,గ్రామస్తుల కు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తాఉంది అని అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు యువకులు,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఐక్యత తో ముందుకు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ రాములు,కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ,బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ నాయకులు ఆనంద్, గోపాల్, రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్,ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం జయరాం,హైస్కూల్ హెచ్ ఎం బాలరాజు,ఉపాధ్యాయ బృందం,స్కూల్ చైర్మన్ లు, అంగన్వాడి టీచర్స్,ఆయాలు, ఆశవర్కర్లు,మరియు మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి, లింగయ్య,దోమ నర్సింలు,రాములు, చెన్నయ్య, వెంకటయ్య, శేఖర్, అంజి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూన్ 2 ( ప్రజా జ్యోతి )
మేకవనంపల్లీ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించామని మేక వనం పల్లి పిఎసిహెచ్ చైర్మన్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ శ్రీ పట్లోల్ల అంజి రెడ్డి తెలిపారు మండల పరిధిలోని మేకవనంపల్లీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు , ఈ సంధర్భంగా సొసైటి చైర్మన్ పి.అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘ రైతులందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు శుభాక్షాంకలు తెలిపారు , ఎందరో మాహనుబావుల త్యాగ



పలితం అని, ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చుస్తూందని , మనం బంగారు తెలంగాణా కోసం కృషిచేయాలని పిలుపు నిచ్చారు. మన తెలంగాణ రాష్ట్రం ఈ పది సంవత్సరాల కాలంలో ఎంతో అబివృద్ధి చెందినది అని తెలియజేసారు, రైతులకు మంచి పంటలు పండాలని, రైతు రాజ్యం రావలాని ఆక్షాంకించారు, ఈ కార్యక్రమం లోఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి సోసైటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్ టేకులపల్లి రాజు,బోయిని శేకర్, సొం రెడ్డి, లంబాడీ బాన్య,పోచమ్మ, సువర్ణ,సుదర్శన్ రెడ్డి,బగయ్య,గోపాలరెడ్డి, మల్లయ్య, పార్వతమ్మ తదితర రైతులు, సంఘం సీఈఓ బాలకృష్ణ స్టాఫ్ అసిస్టెంట్ జహంగీర్, యాదయ్య, కృష్ణ పాల్గోన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రెడ్యానాయక్ కు అతి ఉత్కృష్ట పథకం

ధారూర్ జూన్ 02(ప్రజా జ్యోతి)



గత 33 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఎలాంటి రిమార్క్ లేకుండా విధులలో ఉత్తమ సేవకుగాను ధారూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రెడ్యానాయక్ కు ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆయనకు పథకాన్ని అందించారు.

# వృద్ధురాలికి కౌన్సిలర్ దార్ల కీర్తన-సందీప్ చేయూత



**సిరిసిల్ల, జూన్ 2, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలోని స్థానిక 34వ వార్డు కౌన్సిలర్ సభ్యులు దార్ల కీర్తన-సందీప్ చేయుత అందించారు. ఈ సందర్భంగా వృద్ధాప్యంతో బాధపడుతున్న ఇప్పకాయల మనమ్మను మండపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పకాయల మనమ్మ గత కొంతకాలంగా ఒంటరి జీవితాన్ని గడుపుతూ మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ఆమె పరిస్థితిని చూసి చాలాసార్లు బాధపడేవారిమని, వయసు రీత్యా ఆమెకు ఎవరూ లేరని, అందువల్ల ఒంటరి భావాన్ని వారి మనసు నుండి తొలగించలేకపోయారన్నారు. దీంతో ప్రభుత్వ వృద్ధాశ్రమం గురించి చెప్పి, ఆమె ఇష్ట ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యంతో మాట్లాడి, ఇప్పకాయల మనమ్మను మండపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో చేర్పించడం జరిగిందని అన్నారు. ఒంటరితనంతో మానసికంగా బాధపడుతున్న వారికి ఈ ప్రభుత్వ వృద్ధాశ్రమాలు మనశ్శాంతిని కలిగిస్తాయని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో ఉండే పెద్దవారిని ప్రేమగా చూసుకుంటూ కుటుంబ విలువలు పాటిస్తూ భావితరాలకు చక్కని సందేశాన్ని ఇవ్వాలని కోరారు.

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజల సమస్యలు నేరుగా చెప్పుకునేందుకు ప్రజావాణి నిర్వహణ
- 88 లక్షల 56 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- 1,10,346 పేద కుటుంబాలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడితో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్
- 96,500 కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా
- 1,48,775 రైతుల ఖాతాలలో 136 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జూన్ -02:** సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని, రాష్ట్రమంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా నివాళు లర్పించారు. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దశ, దిశల వెలుగులు విరజిమ్ముతుందని, దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని చెప్పుకునేందుకు మనమంతా గర్వపడుతున్నామని అన్నారు. అటు పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కల్పించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం ప్రభుత్వం కల్పించిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 88 లక్షల 56 వేల మంది మహిళలకు 36 కోట్ల 39 లక్షలకు పైగా నిధులు ఖర్చు చేసి మహిళకూ జీరో టికెట్స్ అందించడం జరిగిందని అన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద జిల్లాలో అర్హులైన 1,10,346 కుటుంబాలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ భరించి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని, 96 వేల 500 కుటుంబాలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలపై దృష్టి పెట్టి, త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని , ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11 వేల 62 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని కలెక్టర్ అన్నారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, మన జిల్లాలోని 1,48,775 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 136 కోట్ల 13 లక్షలకు పైగా నిధులు జమ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, ఏ.సి.పి. -జి. క్రిష్ణ, ఆర్.డి.ఓ.- బి.గంగయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- సంఘమిత్రలో 2006-08 ఇంటర్ బ్యాచ్
- 16ఏండ్ల తరువాత ఒక్క చోట కలిసిన మిత్రులు



**జమ్మికుంట,జూన్2 ( ప్రజా జ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక మయూరి పంక్షన్ హాల్ లో సంఘమిత్ర జూనియర్ కళాశాల 2006-08 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేకరించి ఒకే వేదిక పై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, మెమొంటోస్ తో ఘనంగా సన్మానించారు. 16 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డటువంటి మిత్రులందరికీ ఒక దగ్గరికి చేర్చటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు కంది ప్రవని రెడ్డి,ముంజల సుమంత్,దొంతుల రాకేష్,తాళ్లపల్లి శ్రీనివాస్ ని అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలువ తో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు కళాశాల కరస్పాండెంట్ చదువు రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మామిడి తిరుపతిరెడ్డి, ఏరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సాంబయ్య, కృష్ణారెడ్డి, రవి, సురేష్, రాజన్న, రామచందర్, విజయ్, రహమాన్, పూర్వ విద్యార్థులు రమణారెడ్డి, చిరంజీవి, మహేష్, నాగరాజు, పావని, స్వప్న, అమరావతి, వేణు, మౌనిక, ప్రియాంక, లావణ్య, మమత, రవి ప్రకాష్, జగన్, రవికుమార్, సాగర్, సురేందర్, అర్చన, తిరూప, నజ్మ,స్వాతి, రాజు, రాకేష్, పూర్ణ సుమారు పూర్వ విద్యార్థులు 70మంది పాల్గొన్నారు..

# ఎందరో అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), జూన్ 2** అమరుల త్యాగ ఫలితమే ఈరోజు తెలంగాణ ఏర్పడిందని ఎంపీపీ సంపత్ కుమార్ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి తహసిల్దార్ జాహేదు పాషా అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం తో పాటు అన్ని గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ సాధించిన తీరును స్మరించుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు తెలంగాణ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట,జూన్2( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలో సిరిసేడు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవన్ని జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంగ రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావ్వంపల్లి సత్యనారాయణ , హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వేడుకలు నిర్వహించమని అన్నారు.. సోనియా గాంధీ వాళ్ళనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అని రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయిన ప్రజలకు అందవలసినటువంటి నీళ్ళు ,నిధులు, నియామకాలు అందలేదు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో 6 గ్యారెంటీల హామీలను వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు గాని పెన్షన్లు గాని విద్యా భరోసా కార్డు గాని మహిళలకు మహాలక్ష్మి రూ. 2500 పెన్షన్లు గానీ ప్రభుత్వం అందించే క్రమంలో అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి అందించేందుకు ఎలాంటి అవినీతి లేకుండా ఏ ఒక్క రూపాయి ఎవరికి చెల్లించకుండా పైరవీ లేకుండా అందించేందుకు మేమందరం కృషి చేస్తామని రైతులందరికీ 2లక్షల రుణమాఫీ త్వరలో చేస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలాబాద్రి రాము,అజ్గార్ ,చలపతి ,మరిగిద్ద మొగిలి, నేరేళ్ల కుమార్, కురిమిళ్ళ చిరంజీవి ,రెడ్డి సారంగం ,ఎండి రఫీ, మద్రి సాయి,పుట్ట రాజు ,శివ, నరేందర్ ,సతీష్ ,భూమయ్య, భోగం శ్యాం, భోగం చిరంజీవి, భోగం రాజు, శేఖర్ ,సచిన్, మురాహారి రాజు,యుద్ధంగారి మొగిలి, అక్బర్, గాపూర్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా కౌంటింగ్ ఏర్పాట్లు చేపట్టండి

- కౌంటింగ్ అబ్జర్వర్ నజ్మా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన





**ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో :** ఈనెల 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లను అన్ని పక్కాగా చేపట్టాలని కౌంటింగ్ అబ్జర్వర్ జీ నజ్మా అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను అబ్జర్వర్ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి పరిశీలించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని పేర్కొన్నారు. ముందే ప్లాన్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు కే. మహేశ్వర్, రమేష్ బాబు, రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరులకు ఘనంగా నివాళి

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట, జూన్2(ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని అమరుల స్తూపం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరులకు జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 369 మంది విద్యార్థులు బలిదానాలు కావడం జరిగిందని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమంలో దాదాపు 12 వందల విద్యార్థులు యువకులు అమరులయ్యారని వారు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన అమరులందరు వారి ఆత్మ శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు... తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల బలిదానాలు యువకుల పోరాటాలతోనే సాధ్యమైందని వారు గుర్తు చేశారు. ఆనాటి సమైక్య ఆంధ్రుల పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక వెనుకబాటు జరిగిందని దాని మూలంగా కవులు ,కళాకారులు, మేధావులు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే సామాజిక తెలంగాణ తో పాటు ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందే తెలంగాణ రావాలని వారు కోరారని దాని మూలంగానే 2014 జూన్ 2 తారీఖున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని వారు గుర్తు చేశారు. ప్రత్యేకతెలంగాణ రాష్ట్ర సాధనకు నాందికి నీళ్లు, నిధులు ,నియామకాల,అనే నినాదంతో ఉద్యమ నాయకులంతా అనేక కార్యక్రమాలు చేశారని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కాకతీయ యూనివర్సిటీ, అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం చేశారని వారి యొక్క పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు నాయకులు గండికోట సమ్మయ్య, మల్లేష్,అనిల్, అశోక్, రవి, వెంకటేష్ ,వీరన్న, గణేష్ రెడ్డి అరవింద్,పృథ్వీరాజ్, రాజ్ కమల్ హరీష్, భాస్కర్, మహేందర్, విక్రమ్, వర్మ ,నాని తదితర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి పోలీస్ స్టేషన్ లో సీఐ సుబ్బారెడ్డి ఎస్సై శ్రవణ్ కుమార్. తహసిల్దార్ కార్యాల యంలో తహ సిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎం పీడీవో కార్యాలయంలో ఎంపిపి బాలాజీ రావు, ఎంపీడీవో దివ్యద ర్శనరావు జడ్పిటిసి మినుపల స్వరూప ప్రకాష్ రావు మున్సి.పల్ కార్యాల యంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మి రాజమల్లు, కమిషనర్ వేణుమాధవ్, సింగిల్ విండో కార్యాలయంలో, కార్యాలయంలో ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి సీట్లు పంపిణీ చేశారు విద్యార్థులకు బుక్స్ పెన్సు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), జూన్ 2 :ద**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడుగా జన వీణసదయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారుకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు తెలంగాణ ఆవిర్భావం కొరకు అమరుల త్యాగాలను స్మరించారుఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డిమాజీ సర్పంచులు, మాదాసి సతీష్, తుల మనోహర్రావుపెద్ద రాతి పెళ్లి సర్పంచి ఓరుగంటి కొమురయ్యకాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు రమేష్ సబ్బని రాజమల్లుఎండి రహీం, శివరామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మెట్‌పల్లి ప్రతినిధి జూన్ 2 (ప్రజా జ్యోతి) :** చిన్ననాటి స్నేహితులు, ఒకేచోట చదువుకున్నారు,పదో తరగతి పూర్తయ్యాక కొందరు ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కానీ ఒకరినొకరు కలుసుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో మెట్పల్లి కి చెందిన కనక సోమేశ్వర ఉన్నత పాఠశాలకు 2001 - 2002 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం వెంపెట్ వెంకటేశ్వర కల్యాణ మండపంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను, బోధించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు సహాయం చేసుకునేలా పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన కనక సోమేశ్వర పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రెంజల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయం వద్ద మరియు ప్రధాన కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి, జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకలో తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ ఎస్సై సాయన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

కొత్తగూడెం క్రైమ్, జూన్ 02, ప్రజాజ్యోతి :
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహక శక్తుల పట్ల కఠినంగా ఉంటూ, సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ, ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని





సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహార్,ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సత్యనారాయణ, ముత్యం రమేష్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు,-నాగేశ్వరరావు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీవీ రిపోర్టర్ తమ్మల్ల రాజేష్ పై జరిగిన భౌతిక దాడిని ఖండిస్తున్నాం ..

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు..

భద్రాచలం,జూన్ 02, ప్రజాజ్యోతి :
ఈరోజు భద్రాచల పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దళిత విలేఖరి తమ్మల రాజేష్ పైన జరిగిన దాడి అమానుషమని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు అన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగితే ప్రభుత్వం, చట్టాలు,పోలీసు యంత్రాంగం కు తెలియపరచాలి కానీ ఇస్తాను సారంగా భౌతిక దాడి చేయడం, గాయపరచడం , అవమానించడం సరైన పద్ధతి కాదని అన్నారు. దళిత విలేకరి తమ్మల రాజేష్ పై దాడి యావత్ దళిత సమాజాన్ని అవమానించడమే నాని, మీడియా ద్వారా ప్రశ్నిస్తే దాడి చేయడం అంటే మీడియా స్వేచ్ఛను కూడా హరించడమేనని అన్నారు. ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై భౌతిక దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమల్ల రాజేష్ పై దాడి వ్యక్తిగతం కాదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, కావాలనే తమ్మల రాజేష్ పై దాడి చేయించారని అనుమానం ఉందని అన్నారు. తమల్ల రాజేష్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేని పక్షంలో దళిత ప్రజాసంఘాలతో ఉద్యమానికి సిద్ధమని తెలియజేశారు.



## ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

భద్రాచలం,జూన్ 02, ప్రజాజ్యోతి
సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా సాధించుకొని 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి





చేరుకోవడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.

ఆదివారం నాడు ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ,ఇంజనీరింగ్ వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడీఎంహెచ్వో భాస్కర్, ఎస్ ఓ సురేష్ బాబు, హెచ్ ఎన్ టి సి అశోక్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, ఏ పీ ఓ పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కూసుమంచి ఎంపీపీ బానోత్. శ్రీనివాస్ నాయక్

కూసుమంచి జూన్ 2 ప్రజా జ్యోతి:
కూసుమంచి మండలంలోని మల్లాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని హట్యా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బదావత్ భీల్లి మనవరాలు గాయత్రి అలేఖ్య ఓణీలు వేడుకకు కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ సి డి సి మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశు రాం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వినోద కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ బాసు నాయక్ బాదావత్ వెంకన్న బదావత్ రవి బదావత్ రమేష్ సైదులు స్థానిక నాయకుల కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక అల..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 02, ప్రజాజ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో వివరించారు.





తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్..

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానం లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఇతర అధికారులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యచందన వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతి సౌకర్యాలు : ఐటిడిఏ పి ఓ ప్రతీక్ జైన్

భద్రాచలం,జూన్ 02, ప్రజాజ్యోతి:
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ఈ నెలలో ప్రారంభమవుతున్నందున విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఇంటిని మరిపించేలా అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని





ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.ఆదివారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషలాఫీసర్లతో పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాట్లు, పూర్తి అయిన పనుల వివరాలు, వాటికి సంబంధించిన సమగ్ర డాటా గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ బెడ్లపైన పడుకునే విధంగా కాట్ కటింగ్ పనులు ,పాఠశాల గదిలో గాలి ,వెలుతురు వచ్చేలా వెంటి లెటర్స్ కు మెస్ ఏర్పాట్ల పనులు, ప్రతి పాఠశాల వసతిగృహం సర్వ సుందరంగా తీర్చిదిద్దే పనులు,పరిశుభ్రత పనులు, కొన్ని పాఠశాలల్లో డార్మెటరీ తరగతి గదులకు ఆల్ఫాబెట్ల ప్రకారము నంబర్లు వేయించే పనులు, విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండే విధంగా డిజైన్ పనులు పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయడం జరిగిందని, ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు, అన్ని రూములకు ఏర్పాటు చేశామని,అదేవిధంగా మంచినీటి సరఫరా ట్యాపులు, టాయిలెట్లు, బాత్రూంలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టామని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాంక్ చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉండేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని, అలాగే కొన్ని పాఠశాలల్లో డబుల్ కాట్ మంచాలు ఎక్కువ ఉన్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సరిపడా ఉంచి మిగతా వాటిని వేరే పాఠశాలలకు తరలించి పిల్లలందరూ మంచాలు పైనే పడుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. సంబంధిత ఏటీడీవోలు వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షణ చేసేలా ఆదేశాలు జారీ చేశామని, పాఠశాలల్లో వంటగది షెడ్ ఉన్నచోట కరెంట్ కనెక్షన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన అన్నారు. వేసవి సెలవులకు ఇంటికి వెళ్లిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని విద్యార్థిని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారు పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు పాఠశాలలకు రాగానే వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నది సంబంధిత హెచ్ఎంలు గమనించి వారికి వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ఇకముందు పాఠశాలల్లో పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సమయానుకూలంగా మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించాలని ఆడపిల్లల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలు వసతి గృహాల వారీగా ఏర్పాట్లు సమకూర్చిన దానికి సంబంధించిన ఫోటోగ్రఫీ మరియు ఖర్చుల వివరాలు పరిశీలించారు. అనంతరం యూనిట్ అధికారులు హెచ్ఎం వార్డులతో కలిసి భోజనాలు చేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ,ఎఫ్ డి సి అశోక్ ,ఏసీఎంఓ రమణయ్య, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ టి డి ఓలు నరసింహారావు, రూపా దేవి, చంద్రమోహన్ ,ఏపీవో పవర్ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్సే..!

**అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం**

**బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి.**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నింటిని సాకారం చేస్తాం.**

**అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు**

కూసుమంచి జూన్ 2 ప్రజా జ్యోతి
తెలంగాణ ఇచ్చింది. తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్,



జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఉత్తమ కానిస్టేబుల్ హరి, సిఐ తిరుపతిరెడ్డి

కారేపల్లి, జూన్2, ప్రజా జ్యోతి:
పోలీస్ స్టేషన్ స్థాయిలో విధులలో కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి అందించే ప్రోత్సాహం వారి శ్రమకు విలువను ఇస్తుందని సింగరేణి సిఐ,బి. తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఉత్తమ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ భూక్యా హరికి బహుమతి ప్రధానం చేశారు.




ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కారేపల్లి ఎస్సై రాజారాం తన కింది స్థాయి సిబ్బంది విధులను ఉన్నతంగా నిర్వర్తించేందుకు ప్రోత్సాహంలో భాగంగా ప్రతినెల ఉత్తమ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ కు వ్యక్తిగతంగా బహుమతులు అందజేస్తున్నారని అందులో భాగంగా గత నెలలో కొన్ని కేసులలో నిందితులను గుర్తించి కోర్టుకి తరలించిన కానిస్టేబుల్ హరికి బహుమతి అందించడం జరిగిందన్నారు. ఇలాంటి నిర్ణయాలతో ఉద్యోగుల పట్ల సహృద్భవ వాతావరణం పెరిగి విధుల పట్ల మరింత అంకితభావం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ సిబ్బంది కి చిరు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమైన విషయంగా భావిస్తున్నానన్నారు. స్టేషన్ సిబ్బంది మొత్తం క్రమశిక్షణతో విధుల పట్ల గౌరవంతో పనిచేస్తున్నారని, స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం చేసేందుకు తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగాల పోరాటమే తెలంగాణ

సత్తుపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి ఆర్. సి.
అమరవీరుల త్యాగాల పోరాటమే తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమె క్యాంపు కార్యాలయం అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం ఘనంగా నివాళులర్పించారు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాలు పోరాటం ఢిల్లీ పీఠాన్ని కదిలించి పెద్దల మనసును కరిగించి దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ గొప్ప



ఘట్టమని ఎందరో మహనీయుల త్యాగం అని వందల మంది విద్యార్థులు బలిదానాలని లక్షల మంది పోరాటమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ఇది మన అందరి అదృష్టం అని భావించి ప్రతి ఒక్కరు ఈ దశాబ్ది ఉత్సవాలు వేడుకలను జరుపుకోవాలన్నారు. పట్టణం గ్రామపంచాయతీలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మహేష్ కోర్టు ఆవరణలో 6 వ అదనపు జిల్లా జడ్జి ఏసీపీ కార్యాలయంలో అని శెట్టి రఘు తాసిల్దార్ కార్యాలయంలో యోగేశ్వరరావు మండల పరిషత్ కార్యాలయం నాగేశ్వరరావు గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు సింగరేణిలో జిఎం శాలెం రాజు బెటాలియన్ లో కమాండెంట్ వెంకట్ రాములు వాడవాడలో గ్రామ గ్రామానికి కాంగ్రెస్ నాయకులు జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముదిగొండ జూన్ 02(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.2014 జూన్ 2న ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటికీ పది సంవత్సరాలు పూర్తయింది.ఈసందర్భంగా ఆయా ప్రభుత్వ






కార్యాలయాలు,పాఠశాలలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్, తాసిల్దార్,ఎంపిడిఓ,వ్యవసాయ,పశువైద్య ప్రాథమిక వైద్య కేంద్రాలు,విద్యుత్ ట్రాన్స్కో,సొసైటీ ఐకెపి కార్యాలయలలో జాతీయ జెండాను లాంచనీయంగా ఎగరేశారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి,ఎస్ఐ గజ్జెల నరేష్,ఎంపీపీ సామినేని హరిప్రసాద్,ఎంపిడిఓ ఎస్ శ్రీధరస్వామి,ఎంపీఓ పి సూర్యనారాయణ,ఏవో మందుల రాధ,పశువైద్యాధికారి పి అశోక్,పిహెచ్సి వైద్యాధికారులు అంకం అరుణాదేవి,కె ధర్మేంద్ర, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి,వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, ముత్తారం ఎంపీటీసీ సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి,సొసైటీ సీఈవో కె వెంకటరత్నం, మండల పరిషత్తు ఏఈ వెంకటకృష్ణ,ఏఎస్ఐ ఎం గురునాథం,రెవెన్యూ మండల పరిషత్, వ్యవసాయ,వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగరని మూడు రంగుల జెండా కనిపించని ఆవిర్భావ దినోత్సవం

**బచ్చోడు తండా కార్యాలయం లో ఇష్టారాజ్యంలా పంచాయతీ కార్యదర్శి.**
**మొన్న మంత్రి పర్యటనలో తమ సమస్యలు వ్యక్తం చేసిన స్థానికులు.**
**పంచాయతీ కార్యదర్శుపై సిరియస్ అయిన మంత్రి.**
**త్రాగు నీటి సరఫరా లేక అవస్థలు పడుతున్న స్థానిక ప్రజలు.**

తిరుమలాయపాలెం, జూన్ 2, ప్రజా జ్యోతి :
మండల పరిధిలోని అతిపెద్ద గిరిజన గ్రామమైన బచ్చోడుతండా గ్రామంలో మంచినీటి సరఫరా లేకపోవడంతో స్థానిక ప్రజలు అనేక అవస్థలు




పడుతున్నారు. తమ సమస్యలు పంచాయతీ కార్యదర్శికీ చేప్పకుందామంటే ఎన్నడు కార్యాలయానికి రానీ పరిస్థితి ఏర్పడిందనీ. గతంలో పనిచేసిన దగ్గర కూడా ఇష్టారాజ్యంలా వ్యవహరించాడనీ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్ పై విమర్శలు వినిపిస్తున్నాయి. తానే బాస్ లా వ్యవహారిస్తున్నాడనీ, గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికీ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజలు తమ బాధను విన్నపించుకున్నారు. ఉన్నతాధికారులు ఎన్నీసార్లు ఫోన్ చేసీన పంచాయతీ కార్యదర్శికీ కనువిప్పు కలగడంలేదనీ. కళ్యాణ లక్ష్మి, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్ను, సంబంధిత సంతకాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రతి రోజు తాళం వేసే ఉన్నది తప్ప ఏ ఒక్కరోజు పంచాయతీ కార్యదర్శి కార్యాలయానీకి వచ్చిన దాఖలు లేవనీ, గ్రామంలో మంచినీళ్ల సమస్యలు, డ్రైనేజీ కాలువల పరిస్థితి దయనియంగా మారిపోయిందనీ మంత్రి పోంగులేటీ శ్రీనివాస్ ముందు స్థానిక ప్రజలు తమ అవేదన వ్యక్తం చేశారు. వర్కర్లతో పనీ చేపించుకునీ డబ్బుల కోసం ఫోన్ చేసిన స్పందించడం లేదని దినసరి కార్మికులు పత్రిక వీలేకరుల ముందు తమ అవేదనను వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాన్ని బర్తాఫ్ చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కీ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవో శేషాద్రి
ఇట్టి విషయంపై ఎంపీడీవో శేషాద్రిని వివరణ కోరగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అట్టి పంచాయతీ కార్యదర్శిపై సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

